నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
మంగళవారం 30-1-2024 పేజీలు7
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం శ్రీకాకుళం



## ప్రతి పల్లెకు తారు రోడ్డు నిర్మాణం

- డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు
- చేనులపాలెంలో బంగారమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి
- చిననందిపల్లి - చేనులపాలెం తారురోడ్డు ప్రారంభం



దేవరాపల్లి,జనవరి 29, మేజర్‌న్యూస్ : గ్రామ గ్రామానికి మధ్య ఉన్న దూరాలను సౌకర్యవంతమైన దారులు ఏర్పాటు చేసి ప్రయాణాన్ని సుఖమయం చేసే మిగతా 2లో

# మహిళల జీవన పరిస్థితులు మార్చడమే లక్ష్యం

### ఇచ్చిన మాట ప్రకారం వై.ఎస్.ఆర్.ఆసరా అమలు- చీపురుపల్లిలో 100 పడకల ఆసుపత్రికి త్వరలో శంకుస్థాపన-వైఎస్సార్ సంబరాల్లో మంత్రి బొత్స సత్యనారాయణ

**విజయనగరంబ్యూరో/(చీపురుపల్లి), జనవరి 29, మేజర్ న్యూస్:** రాష్ట్రంలోని మహిళల జీవన స్థితిగతులు మార్చేందుకు, వారి ఆరోగ్య సంరక్షణ, వారి పిల్లల విద్యకోసమే ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ అన్నారు. మహిళలకు తమ కుటుంబాల్లో గౌరవం పెంచేందుకే ప్రతి పథకాన్ని మహిళల పేరుతో అందించేలా ముఖ్యమంత్రి చర్యలు చేపట్టారని పేర్కొన్నారు. ఎన్నికల ముందు మహిళలకు ఇచ్చినమాట నిలబెట్టుకుంటూ వై.ఎస్.ఆర్.ఆసరా కార్యక్రమం ద్వారా స్వయంశక్తి మహిళలకు రుణమాఫీ కోసం నిధులు నాలుగు విడతల్లో విడుదల చేయడం జరిగిందన్నారు. చీపురుపల్లి మండల స్థాయిలో వై.ఎస్.ఆర్.ఆసరా నాలుగో విడత సంబరాల కార్యక్రమం స్థానిక కనకమహాలక్ష్మి అమ్మవారి ఆలయ మైదానంలో సోమవారం నిర్వహించారుఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి బొత్స సత్యనారాయణ తొలుత స్వర్గీయ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. యీ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వ పథకాలను అర్హులైన వారందరికీ ఎటువంటి అవినీతికి, రాజకీయ పక్షపాతానికి



తావులేకుండా అందిస్తున్నామని పేర్కొన్నారు. చీపురుపల్లిలో త్వరలోనే వంద పడకల ఆసుపత్రికి శంకుస్థాపన చేయనున్నామని, ఈ ఆసుపత్రి ఏర్పాటుతో యీ ప్రాంత వాసులు ప్రతి వైద్య అవసరం కోసం విజయనగరం వెళ్లాల్సిన అవసరం వుండదన్నారు. జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలను ఆర్థికంగా మిగతా 2లో

# అందరినీ కలుసుకుంటూ.. అందరితో కలిసిపోతూ..

## పట్టణంలోని క్యాడర్‌తో భరత్ కుమార్

2లో





### ఈ ఎంపీతో

# వేగలేకపోతున్నాం!

### విశాఖలో ఎంవీవీకి తగ్గుతున్న ఆదరణ

### సీఎం సభ సాక్షిగా చాలా మంది డుమ్మా

### ఎంవీవీ పిలిచినా రాలేమంటూ మొండికేసిన పలువురు కార్పొరేటర్లు

**విశాఖపట్నం, జనవరి 29, మేజర్‌న్యూస్:** విశాఖ తూర్పు నియోజకవర్గంలో వైసీపీ వర్గ విబేధాలు ఒకొక్కటిగా బయటపడుతున్నాయి. విశాఖ తూర్పు ఇన్‌చార్జిగా ఎంపీ ఎంవీవీని ప్రకటించిన నాటి నుంచి నేతలిక్కడ ఎడమొఖం పెడమొఖంగానే ఉంటున్నారు. ఇటీవల భీమిలిలో జరిగిన సీఎం జగన్ 'సిద్ధం' సభ సాక్షిగా ఎంవీవీ తీరు మరింత దారుణంగా మారింది. వాస్తవానికి సీఎం సభకు తూర్పు మాజీ ఇన్‌చార్జి, వుడా చైర్‌పర్సన్ అక్కరమాని వర్గం మొత్తం డుమ్మా కొట్టింది. భీమిలి వేదికతో పాటు బహిరంగ సభ ప్రాంతంలోనూ తూర్పు కార్పొరేటర్ల జాడ కూడా కనిపించ లేదు. సభకు ముందు రోజు రాత్రి ఎంపీ కార్యాలయంలో కార్పొరేటర్లు, ఎంవీవీకి మధ్య ఘర్షణ పూరిత వాతావరణం చోటు చేసుకుందని తెలిసింది. ప్రతి విషయంలోనూ నిధులు సమకూర్చడం కుదరదంటూ ఎంపీ..అలా అయితే తాము పని చేయలేమంటూ కార్పొరేటర్లు ఆయనతో వాగ్వివానికి దిగినట్టు సమాచారం. ఎంపీ కూడా కాస్త ఘాటుగా మాట్లాడటంతో తమను ఆయన చులకనగా చూస్తున్నారంటూ కార్పొరేటర్లు మండిపడ్డారని తెలిసింది. కాగా, సమన్వయకర్తగా నియామకం అయిన కొత్తలో ఎంవీవీ సత్యనారాయణ కాస్త తాయిలాలు అందించినా.. ఆ తరువాత కాలంలో మాత్రం క్యాడర్‌ను కూడా పెద్దగా పట్టించుకోవడంలేదనే వాదన బలంగా వినిపిస్తోంది. మరోపక్క నియోజకవర్గంలో అత్యధికంగా వున్న యాదవ సామాజికవర్గ నేతల అంతర్గతంగా వ్యతిరేకిస్తున్నట్టు తెలుస్తోంది. ఒకరిద్దరు నేతలు ఎంవీవీ వెంట వున్నా.. నియోజకవర్గంలో వున్న పూర్తిస్థాయి యాదవ నేతలు మాత్రం ఎంవీవీకి దూరంగా వుంటూ వస్తున్నట్టు తెలుస్తోంది. యాదవ సామాజికవర్గం అత్యధికంగా వున్న విశాఖ తూర్పులో.. అగ్రవర్గానికి చెందిన ఎంవీవీకి నియోజకవర్గం సమన్వయకర్త బాధ్యతలు అప్పగించడం పట్ల పలువురు మొదటి నుంచి వ్యతిరేకిస్తూ వస్తున్నారు. అధిష్టానం మరోమారు పునరాలోచించి అక్కరమాని విజయనిర్మలను ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించాలనే వాదన బలంగానే ఆ నియోజకవర్గంలో వినిపిస్తోంది.





**ఆయనుంటే మేం రాం**

తూర్పు నియోజకవర్గం నుంచి, వైసీపీ నుంచి ఎమ్మెల్సీ వంశీకృష్ణ బయటకు వెళ్లిపోవడానికి ఒకేఒక్క వ్యక్తి కారణమని ఇప్పుడు ప్రచారం జరుగుతోంది. సీనియర్లను కాదని ఎంపీ ఎంవీవీ ఓ వైపు ఆడిటర్ జీవీతోనూ మరోవైపు ఓ కార్పొరేటర్ భర్తతోనూ సఖ్యతగా ఉండడాన్ని ఆ నియోజకవర్గ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. ముఖ్యంగా యాదవ సామాజికవర్గం నేతలెవరూ ఇప్పుడు ఎంవీవీకి మద్దతుగా మాట్లాడలేకపోతున్నారు. వాస్తవానికి అక్కరమాని విజయనిర్మల వర్గంతో ఎంపీ ఎంవీవీ సఖ్యతగా లేకపోవ డం కూడా ఆయనకు మైనస్సేనని అంటున్నారు. రాజకీయంగా అధిష్టానం అంచనాల్ని ఎంవీవీ మిగతా 2లో

### త్యాగంతోనే పవన్

# రాజకీయ ప్రస్థానం ప్రారంభం

### మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ



**అనకాపల్లి, జనవరి 29, మేజర్‌న్యూస్:** జనసేన అధినేత పవన్ కళ్యాణ్ రాజకీయ ప్రస్థానం త్యాగంతోనే మొదలైందని మాజీ మంత్రి కొణతాల రామకృష్ణ గుర్తు చేశారు. అనకాపల్లి పట్టణలోని పెంటకోట కన్వెన్షన్ హాలులో సోమవారం నిర్వహించిన కొణతాల జనసేన ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ను చూస్తే కీ.శే. బూర్గుల రామకృష్ణారావు, టంగుటూరి ప్రకాశం పంతులు లాంటి త్యాగమూర్తులు గుర్తుకు వస్తున్నారు అన్నారు. 2014లో టీడీపీ అధికారంలోకి రావడం కోసం పవన్ ఒక్కచోట కూడా అభ్యర్థిని పోటీలో పెట్టలేదని చెప్పారు. అప్పట్లోనే ఆయన అలా త్యాగం చేశారని వరుసగా పదేళ్లు నిరంతరం పోరాటంలో ఉండటం సాధారణమైన విషయం కాదని, ఈ పదేళ్లు నేను రాజకీయాలకు దూరంగా ఉన్నానని అన్నారు. అలాగే ఆ పార్టీ మిగతా 2లో

### వైఎస్సార్ ఆసరాతో..

# స్త్రీల జీవితాలలో వెలుగులు

### రెవెన్యూ శాఖా ధర్మాన ప్రసాదరావు వెల్లడి

**శ్రీకాకుళం జనవరి 29 మేజర్ న్యూస్:** వైయస్సార్ ఆశలతో స్త్రీల జీవితాల్లో వెలుగులు నిండాయని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి ధర్మాన ప్రసాదరావు అన్నారు. పలు చోట్ల వైఎస్సార్ ఆసరా నాలుగో విడత కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలకు ఆయన ముఖ్య అతిథిగా విచ్చేసి ఇచ్చిన మాట తప్పకుండా స్త్రీల జీవితాల్లో భరోసా నింపిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్ కాంగ్రెస్ నేతృత్వాన నడుస్తున్న ప్రభుత్వం అని పునరుద్ఘాటించారు. నగర పాలక సంస్థ పరిధిలోని బలగ ప్రధాన మంచినీటి సరఫరా కేంద్రం వద్ద రూ.4 కోట్లతో నిర్మించిన 5 ఎంఎల్డి ఇన్ ఫిల్ట్రేషన్ గ్యాలరీ,కలెక్షన్ వెల్,పంప్ హౌస్,వాటర్ వర్క్స్ అభివృద్ధి పనులు రెవెన్యూ శాఖామాత్యులు ధర్మాన ప్రసాదరావు ప్రారంభించారు. అనంతరం నగర పాలక సంస్థ పరిధిలో బలగ వద్ద ఏర్పాటు చేసిన సభలో,అలానే గార ఎంపీడీఓ కార్యాలయం ప్రాంగణాన ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. ఈ రెండు చోట్లా ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత పంపిణీ కార్యక్రమానికి మంత్రి ధర్మాన ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...గెలిచినప్పుడు ఒక మాట, అధికారంలోకి వచ్చాక వేరొక మాట చెప్పే ప్రభుత్వం ఇది కాదు. ఎన్నికల ముందు ఏం



చెప్పామో అది తు.చ.తప్పకుండా చేసిన ఘనత మాది. పాదయాత్ర లో మహిళా సంఘాలు వారు కష్టాలు వైఎస్ జగన్ కి వివరించారు. అప్పటికే మానిఫెస్టో విడుదల అయ్యింది అని, కనుక నాలుగు దఫాలలో మీ రుణాలు చెల్లిస్తాం అని జగన్ చెప్పారు. అన్నవిధంగానే నాలుగో దఫా వేశాం. ఆ ఆనందం మీతో పంచుకునేందుకు, సంక్షేమ పథకాల వెనుక ఉన్న ముఖ్య ఉద్దేశం వివరించేందుకు ఏర్పాటు చేసిన సభలో పాల్గొనడం ఆనందంగా ఉంది. స్వతంత్రం వచ్చి 75ఏళ్లు అవుతోంది. కానీ వాటి ఫలితాలు పొందని వారు నిరాశ, నిస్పృహలో ఎంతో మంది ఉండిపోయారు. అలాంటి వర్గాలను గుర్తించి ఇల్లు, విద్య, వైద్యం వంటి సదుపాయాలు ప్రభుత్వమే కల్పించింది. శ్రీకాకుళం పట్టణంలో 500 కోట్ల రూపాయలు వెచ్చించి 20 వేల మందికి ఇళ్ళ పట్టాలు పంపిణీ చేశాం. ప్రభుత్వం అందించిన తోడ్పాటు వల్లనే ఈరోజు ప్రతి కుటుంబం సంతోషంగా ఉంది. ఇంతకు ముందు మహిళా సంఘాలకు, రైతులకు చెప్పిన హామీలు మిగతా 2లో

### ఆడుదాం ఆంధ్ర

# క్రీడాకారులకు గొప్ప వరం

### శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్



**నరసన్నపేట జనవరి 29,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా క్రీడాకారులకు ఓ చక్కని అవకాశం అని వారిలో దాగివున్న క్రీడా ప్రతిభను బయటకు తీసి ప్రపంచానికి చాటి చెప్పే గొప్ప వరమని, ఈ పోటీల్లో సత్తా చాటి నరసన్నపేట కీర్తి ప్రతిష్టలు ఇనుముడంపజేయాలని ఆంధ్రప్రదేశ్ మాజీ డిప్యూటీ సీఎం జిల్లా పార్టీ అధ్యక్షులు నరసన్నపేట సీనియర్ సభ్యులు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. సోమవారం నరసన్నపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నియోజకవర్గం స్థాయి ఆడుదాం ఆంధ్ర ఫైనల్ పోటీల విజేతలకు బహుమతి ప్రధాన కార్యక్రమానికిఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జగనన్న ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందని, విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు ప్రోత్సాహకాలు అందిస్తుందన్నారు. క్రీడల్లో రాణించడం వల్ల ఉద్యోగ అవకాశాలు తోపాటు పేరు ప్రఖ్యాతలు లభిస్తాయన్నారు. ఆడుదాంమిగతా 2లో

### వంద మెట్రిక్ టన్నుల

# మిరియాలు కొనుగోలు

### కిలో మిరియాలకు రూ.500లు మద్దతు ధర- మండలానికి పది మెట్రిక్ టన్నులు టార్గెట్- ఐటిడి ఏ ఆధ్వర్యంలో మిరియాలు కొనుగోలు-జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**పాడేరు: జనవరి 29,మేజర్ న్యూస్ :**గిరిజన రైతుల నుండి వంద మెట్రిక్ టన్నుల మిరియాలు కొనుగోలు చేయడానికి లక్ష్యంగా నిర్దేశించామని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ స్పష్టం చేసారు. రైతులకు గిట్టుబాటు ధర అందించాలని అధికారులను ఆదేశించారు. 11 మండలాల వ్యవసాయాధికారులు, ఉద్యాన వన అధికారులు, కాఫీ లైజన్ వర్కర్లతో కలెక్టరేట్ సమావేశ మందిరంలో మిరియాలు కొనుగోలుపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మిరియాలను దళారులకు తక్కువ ధరకు విక్రయించ కుండా రైతులకు అవగాహన కల్పించాలని స్పష్టం చేసారు. కొయ్యూరు మినహా ప్రతీ మండలంలో పది మెట్రిక్ టన్నుల మిరియాల కొనుగోలు చేస్తామన్నారు. కిలో మిరియాలకు రూ.500లు రైతులకు చెల్లిస్తామన్నారు. నాణ్యమైన మిరియాలను మాత్రమే కొనుగోలు మిగతా 2లో

### విశాఖలో ఏపీఈఆర్సీ

# ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభం

### తొలి రోజు 17మంది అభిప్రాయాలు




**విశాఖపట్నం, జనవరి 29 మేజర్‌న్యూస్:** గృహ విద్యుత్ వినియోగదారులపై విద్యుత్ చార్జీల పెంపునకు డిస్కంలు ఎలాంటి ప్రతిపాదనలూ చేయలేదని ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ విద్యుత్ నియంత్రణ మండలి ఆధ్వర్యంలో 2024-25 ఆర్థిక సంవత్సరానికి వార్షిక ఆదాయ అవసరాలు, రిటైల్ ధరలపై ఏపీ రాష్ట్ర విద్యుత్ వినియోగదారుల ప్రజాభిప్రాయ సేకరణ సోమవారం విశాఖలోని ఏపీఈపీడీసీఎల్ కార్పొరేట్ కార్యాలయంలో ప్రారంభమైంది. ఏపీఈఆర్సీ చైర్మన్ జస్టిస్ సీవీ నాగార్జున రెడ్డి, సభ్యులు ఠాకూర్ రామసింగ్, పీవీఆర్ రెడ్డి అధ్వర్యంలో బుధవారం వరకు నిత్యం విశాఖ నుంచి అన్ని డిస్కంలకు సంబంధించిన అభిప్రాయాల్ని సేకరించనున్నారు. గురువారం ఏపీజెన్‌కో కు సంబంధించిన అభిప్రాయాల్ని అభ్యంతరదారుల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలోని అన్ని విద్యుత్ సర్కిల్, డివిజన్ కార్యాలయాల నుంచి స్వీకరించనున్నారని అధికారులు పేర్కొన్నారు. ఏపీ ట్రాన్స్‌కో జేఎండీ కేవీఎన్ మిగతా 2లో

# విశాఖలో ఏపీఈఆర్సీ ప్రజాభిప్రాయ సేకరణ ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

చక్రధరబాబు, విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలు పృథ్వీతేజ్ ఇమ్మడి (ఈపీడీసీఎల్), కె.సంతోషరావు (ఎస్పీడీసీఎల్, ఏపీ సీపీడీసీఎల్) తమ సంస్థలు సాధించిన ప్రగతిని, వినియోగదారులకు అందిస్తున్న సేవలతో పాటు టారిఫ్ ప్రతిపాదనల్ని ఈ సందర్భంగా చదివి వినిపించారు.

**గతేడాది టారిఫ్‌నే..**

విద్యుత్ చార్జీల్ని పెంచబోమని, గతేడాది టారిఫ్‌నే అమలు చేయనున్నామని విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. సోమవారం నాటి ప్రజాభిప్రాయ సేకరణలో చైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి ప్రారంభోపన్యాసం చేశారు. వినియోగదారుల ప్రయోజనాల్ని కాపాడుతూ, విద్యుత్ సంస్థల ఆర్థిక శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సమతూకం ఉండేలా ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి నిర్ణయాలు తీసుకొంటుందని పేర్కొన్నారు. 2024–25 ఆర్థిక సంవత్సరానికి విద్యుత్ వినియోగదారుల విస్తృత ప్రయోజనాల దృష్ట్యా ఏపీ విద్యుత్ నియంత్రణ మండలి తీసుకున్న నిర్ణయాల్ని కూడా ఆయన వివరించారు. 2021లో విద్యుత్ నియంత్రణ మండలి తీసుకువచ్చిన సవరణ ద్వారా నిర్దేశిత కాల పరిమితిలోని సేవల్ని అందించనట్టయితే వినియోగదారులకుర పరిహారం చెల్లించాల్సిందిగా నిబంధన తీసుకురావడం జరిగింది. ఇందులో భాగంగా ఫ్యూజ్–ఆఫ్ కాల్స్, కొత్త కనెక్షన్ల మంజూరీ కోసం కొత్త దరఖాస్తుల ప్రాసెసింగ్, కొత్త కనెక్షన్ల విడుదల, తప్పుడు డిస్కనెక్షన్ వంటి కొన్ని సేవలకు సంబంధించి స్టాండర్డ్ ఆఫ్ పర్ఫార్మెన్స్ రెగ్యులేషన్‌ను సవరించడం ద్వారా విద్యుత్ వినియోగదారులకు స్వయంచాల కంగా పరిహారం చెల్లింపు ప్రవేశపెట్టడమే కాకుండా కచ్చితంగా అమలు చేయబడుతుందని ఆయన తెలిపారు. 2022–23లో 20,190 మంది వినియోగదారులకు 52లక్షలు, 2023–24 మొదటి త్రైమాసికం ముగిసే నాటికి 5754 మంది వినియోగదారులకు రూ.6.5 లక్షలు పరిహారాన్ని విద్యుత్ పంపిణీ సంస్థలు చెల్లించాయని తెలిపారు. ఆర్‌ఈసీ ప్రకటించిన రేటింగ్స్‌లో దేశం మొత్తంగా 7 విద్యుత్ సంస్థల్లో మన రాష్ట్రంలోని మూడు విద్యుత్ పంపిణీ సంస్థలు ఏ%––%గ్రేడ్ సాధించినందుకు నాగార్జున రెడ్డి అభినందనలు తెలిపారు.

**ప్రత్యేక అధికారుల నియామకం**

విద్యుత్ సరఫరా స్థితి, సేవా సమస్యలపై వాస్తవ పరిస్థితిని శ్యాంపిల్‌గా తనిఖీ చేయడానికి ప్రత్యేక అధికారుల్ని నియమించామని నాగార్జున రెడ్డి స్పష్టం చేశారు. డిస్కంల నుంచి ఎటువంటి నిర్లక్ష్యం లేదా డిఫాల్ట్ లేనప్పటికీ, డిపార్ట్మెంటేతర వ్యక్తులు లేదా జంతువులకు సంబంధించిన ప్రాణాంతక/ప్రాణాంతకం కాని విద్యుత్ ప్రమాదాలకు పరిహారం చెల్లించడానికి, కమిషన్ భద్రతా నియమావళికి సంబంధించి రెగ్యులేషన్‌కు సవరణను జారీ చేయడం వల్ల విద్యుత్ ప్రమాదం జరిగిన ప్రదేశంతో సంబంధం లేకుండా, బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా వారికి సాంత్వన అందించడానికి ఈ నిబంధన ఉపయోగపడుతుందన్నారు. ఇలాంటి నిబంధన దేశంలో మరే కమిషన్ ఇవ్వలేదని స్పష్టం చేశారు. రాష్ట్రం నలుమూలల నుంచి అందరికీ అవకాశం కల్పించడానికి వ్యక్తిగత విచారణతో పాటు అవసరమైన విషయాలపై బహిరంగ విచారణను కూడా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా తమ అభిప్రాయాలను తెలియచేసేందుకు 71మంది నమోదు చేసుకున్నారని, ఈ నాలుగు రోజులు వారి నుంచి అభిప్రాయాల్ని స్వీకరిస్తామని ఆయన తెలిపారు. సోమవారం నాటి కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా 17మంది (నమోదు చేసుకున్నవారు 10మంది, ఏపీఈఆర్సీ అనుమతితో మరో ఏడుగురు) వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ సర్కిల్, డివిజన్ కార్యాలయాల్లో పాల్గొని వారి అభిప్రాయాల్ని తెలియజేశారన్నారు. కార్యక్రమంలో ఏపీఈఆర్సీ సెక్రటరీ డి.రమణయ్యశెట్టి, విద్యుత్ పంపిణీ సంస్థల డైరెక్టర్లు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. గురువారం వరకు ఉదయం 10.30గంటల నుంచి ఒంటి గంట వరకు, 2గంటల నుంచి సాయంత్రం 4.30గ వరకు జరగనున్న ప్రజాభిప్రాయ సేకరణకు విద్యుత్ వినియోగదారులు ద్వారా లైవ్ స్ట్రీమింగ్ ద్వారా వీక్షించుకోవచ్చన్నారు

# ఈ ఎంపీతోవేగలేకపోతున్నాం!

(మొదటి పేజీ తరువాయి)

అందుకోలేకపోతున్నారని, ఆయన పాదయాత్రకు కూడా జనం నుంచి అంతంతమాత్రంగానే స్పందన ఉంటోందని ఆ ప్రాంత వాసులే చెబుతున్నారు. ఎంపీ కార్యక్రమాలకు కనీసం కొన్ని వార్డుల కార్యకర్తలు కూడా పూర్తిగా సహకరించడం లేదనే విమర్శలున్నాయి. నియోజకవర్గంలో మహిళామణులకు సంక్రాంతి వేళ చీరలు పంపిణీ చేస్తానంటూ ఎంపీ ఎంవీవీ అధిష్టానానికి హామీ ఇచ్చారని, అయితే అక్కడి వర్గపోరు కారణంగా కనీసం ఆ హామీ కూడా ఆయన నెరవేర్చకపోవడంతో పార్టీ పెద్దలు కూడా ఎంవీవీ తరుపై మండిపడినట్టు తెలిసింది. మరోవైపు సర్వేల్లోనూ ఎంపీ పేరు వెనకబడే ఉందని, భవిష్యత్తులో ఆయన సమన్వయకర్తగా కూడా కొనసాగుతారో లేదో అన్నది అనుమానమేనంటున్నారు. రూ.కోట్లు ఖర్చు చేస్తానని హామీ ఇచ్చి సమన్వయకర్త పదవిని పొందిన ఎంపీ ఎంవీవీ ప్రస్తుతం లక్షల్లో కూడా ఖర్చు పెట్టడానికి వెనుకాడుతున్నారంటున్నారు. ఇప్పటికైనా పోస్టుమార్టం నిర్వహించుకోకపోతే ఎంవీకి భారీ నష్టం వాటిల్లక మానదని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

# ప్రతి పల్లెకు తారు రోడ్డు నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)

ప్రయత్నంలో భాగంగా ప్రతి పల్లె పల్లెకు తారు రోడ్లు నిర్మిస్తున్నామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి బూడి ముత్యాలనాయుడు అన్నారు. మండలంలోని చిననందిపల్లి గ్రామం నుండి చేనులపాలెం గ్రామం వరకు రూ.1.12 కోట్ల రూపాయలతో ఎంజిఎన్ఆర్ఇజిఎస్ నిధులతో నిర్మించిన తారురోడ్డును ప్రారంభించారు. అనంతరం చేనులపాలెం గ్రామంలో బంగారమ్మ తల్లి మహోత్సవం సంధర్భంగా అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కిలపర్తి రాజేశ్వరి, జెడ్పీటీసీ కర్రీ సత్యం, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు కిలపర్తి భాస్కరరావు,జే సి ఎస్ మండల కన్వీనర్ కె.వి రమణ, కొప్పల వెలమ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ వరదపురెడ్డి సింహాచలం నాయుడు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# క్రీడాకారులకు గొప్ప వరం

(మొదటి పేజీ తరువాయి)

ఆంధ్ర క్రీడా పోటీల్లో క్రీడాకారులందరూ సత్తా చాటాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ స్థాయిలో ఐదు క్రీడా విభాగాల్లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు బహుమతి ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు అన్నపూర్ణ రామారావు, పోలాకి ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, పిఎసిఎస్ అధ్యక్షులు పొన్నాన దాలినాయుడు, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బూరల్లి శంకర్, ఎంపీడీవో బి మధుసూదనరావు పి.డిలు పాల్గొన్నారు.

# మహిళల జీవన పరిస్థితులు మార్చడమే లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి)

బలోపేతం చేసేందుకు, వారిలో మనోధైర్యాన్ని పెంచేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. మహిళల ఆరోగ్యాన్ని మెరుగుపరి చేందుకు, గర్భిణీలు బాలింతలకు సంపూర్ణ పోషణ వంటి కార్యక్రమాలు చేస్తోందన్నారు. వారి భద్రత కోసం దిశ వంటి కార్యక్రమాలు చేపడుతోందని చెప్పారు. మహిళలు వ్యాపారాలు నిర్వహించుకొని ఆదాయం సంపాదించేలా చేయూత వంటి కార్య క్రమాల ద్వారా ప్రభుత్వం సహాయ పడుతోంద న్నారు. ప్రభుత్వం చేపట్టిన పథకాలన్నీ మహిళలకు సక్రమంగా చేరేలా జిల్లా యంత్రాంగం నిరంతరం కృషిచేస్తోందన్నారు జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాష్ట్రంలో నవరత్నాలుగా అమలు చేస్తామని చెప్పిన హామీలన్నీ అమలు చేశా మని, మహిళలు స్వశక్తితో ఆర్థికంగా స్వయంశక్తి మంతులుగా నిలిచేలా తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ దేనని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలతో రాష్ట్రంలో ప్రతి కుటుంబం ఆనందంగా వుందన్నారు.ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను నేరుగా ప్రజలకే అందించడం ద్వారా ఎలాంటి అవినీతికి, ఆశ్రిత పక్షపాతానికి తావులేకుండా పారదర్శకంగా అమలు చేస్తున్న ప్రభుత్వం ఇదొక్కటేనని పేర్కొన్నారు. తమ ప్రభుత్వ హయాంలో చీపురుపల్లిలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల, డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని, వంద పడకల ఆసుపత్రి కూడా ఏర్పాలు చేస్తున్నామని చెప్పారు.యీ సందర్భంగా చీపురుపల్లి మండలంలోని 14,727 మంది స్వయంశక్తి సంఘాల మహిళలకు రూ.11.54 కోట్ల వై.ఎస్.ఆర్.ఆసరా మొత్తాలకు సంబంధించిన చెక్కును మంత్రి బొత్స సత్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా డ్వాక్రా మహిళలు తయారు చేసిన వస్తువులు, ఉత్పత్తుల ప్రదర్శనను ఏర్పాటు చేయగా మంత్రి, జిల్లా కలెక్టర్, జెడ్పీ ఛైర్మన్, ఎంపి తదితరులు తిలకించారు.ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.సి. రఘురాజు, డి.ఆర్.డి.ఏ. ప్రాజెక్టు డైరక్టర్ కళ్యాణ చక్రవర్తి, ఆర్.డి.ఓ. బి.శాంతి, జెడ్పీటీసీ వలిరెడ్డి శిరీష, ఎంపిపి ఇప్పిలి వెంకటనరసమ్మ తదితరులు పాల్గొన్నారు.

**విలేజ్ హెల్త్ క్లినిక్, రైతుభరోసా కేంద్రాలను ప్రారంభించిన మంత్రి**

చీపురుపల్లిలో రూ.20.80 లక్షలతో నూతనంగా నిర్మించిన వై.ఎస్.ఆర్. విలేజ్ హెల్త్ క్లినిక్‌ను మంత్రి బొత్స సత్యనారాయణ సోమవారం ప్రారంభించారు. రూ.23.94 లక్షలతో నిర్మించిన రైతుభరోసా కేంద్ర భవనాన్ని కూడా మంత్రి ప్రారంభించారుచీపురుపల్లి మేజర్ పంచాయతీకి చెందిన 41 మంది ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్ల పట్టాలను కూడా మంత్రి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ. బి.శాంతి, తహశీల్దార్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరినీ కలుసుకుంటూ..
# అందరితో కలిసిపోతూ..



అనకాపల్లి, జనవరి 29, మేజర్ న్యూస్: అనకాపల్లి పట్టణంలోని వివిధ వర్గాల పెద్దలను కలిసి వారి ఆశీస్సులను అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్ సోమవారం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం క్యాడర్ అంతా సమైక్యంగా ఉండి గెలుపే లక్ష్యంగా కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సీపీ పట్టణ అధ్యక్షులు మందపాటి జానకిరామరాజు, జిల్లా కార్యదర్శి జాజుల రమేష్, రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పలక రవి, 84 వ వార్డు ఇన్చార్జ్‌కోరుకొండ రాఘవ, జిల్లా వాణిజ్య విభాగ్య అధ్యక్షులు కడిమిశెట్టి సతీష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుండా రమేష్ గుప్తా,డొంక సత్తిబాబు, మొగలపల్లి సుబ్బారావు, తాటికొండ జీవన్, న్యూ కాలనీ మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఈసిఎస్‌లో అక్రమాలు
## మంత్రి బొత్స నోరు విప్పాలి



గరివిడి జనవరి29(మేజర్ న్యూస్):ఆర్.ఈ. సి.ఎస్ లో ఎనర్జీ అసిస్టెంట్ల నియామకంలో జరిగిన అక్రమాలు, అవినీతిపై మంత్రి బొత్స సత్యనారాయణ నోరు విప్పాలని విజయనగరం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కిమిడి నాగార్జున డిమాండ్ చేశారు.గరివిడి మండలానికి సంబంధించి స్థానిక లైన్స్ క్లబ్ సమావేశ మందిరంలో జయహో బీసీ సభను సోమవారం నిర్వహించారు.ఈ సందర్భంగా నాగార్జున మాట్లాడుతూ ఐటిఐ నకిలీ సర్టిఫికెట్లు సమర్పించిన వారికి ఉద్యోగాలు కల్పించి భారీగా అక్రమాలు జరిగాయని విజిలెన్స్ తనిఖీల్లో వెల్లడైందని అన్నారు. పోస్టుల భర్తీ లలో నిబంధనలు పాటించలేదని, అర్హతలు లేని వారికి ఉద్యోగులు ఇచ్చారని విచారణలో తేలింది అన్నారు. దీనిపై మంత్రి బొత్స మౌనం వీడలన్నారు.లో అవినీతి పై మంత్రి నోరు విప్పకపోవడం పలు అనుమానాలకు తావిస్తుందన్నారు. నాలుగున్నర సంవత్సరాలు నియోజకవర్గాన్ని గాలికి వదిలేసిన మంత్రి బొత్స ఎన్నికల ముందు నియోజకవర్గ పర్యటనలుతో హడావిడి చేస్తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అల్లు విజయ కుమార్,కర్రోతుఆర్.ఈ. సి.ఎస్.లో అక్రమాల మంత్రి బొత్స నోరు విప్పాలి.

# త్యాగంతోనే పవన్ రాజకీయ ప్రస్థానం ప్రారంభం

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వచ్చిన తరువాత నా జన సైనికులకు ఇది చేయండి, నా కార్యకర్తలు చేయండని ఏ రోజు అడగలేదని అదీ ఆయన నిజాయతీ, నిరాడం భరత నైజమని అన్నారు. ఆయన పిలుపు మేరకు నేడు లక్షలాది మంది వేచి చూస్తున్నారని అన్నారు. వేల మంది అక్కాచెల్లెమ్మలు, అన్నదమ్ములు జన సైనికు లుగా పదేళ్లు ఆయనతో పాటు కష్టాలను పడి ఉద్యమాల్లోనే కొనసాగారని ముం దుంది మన జనసేన రాజ్యమే అని అన్నారు.

ఈ కార్యక్రమానికి విశాఖ ఉమ్మడి రూరల్ జిల్లా అధ్యక్షులు పంచకర్ల రమేష్ బాబు, జనసేన పిఏసీ చైర్మన్ నాదెండ్ల మనోహర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ, శివ శంకర్, సత్యనంద్, చోడవరం ఇన్చార్జి పీవీఎస్ఎన్ రాజు, పాయకరావుపేట ఇన్చార్జి గెడ్డం బుజ్జి, నర్సీపట్నం ఇన్చార్జి సూర్య చంద్రరావు, పాడేరు ఇన్చార్జి గంగూలీ, మాడుగుల ఇన్చార్జి కిడారి.

అరకు ఇన్చార్జి సిట్టన్షెట్టి చిరంజీవి, భీమునిపట్నం ఇన్చార్జి పంచకర్ల సందీప్, యలమంచిలి ఇన్చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి సుందరపు విజయ్ కుమార్, అనకాపల్లి ఇన్చార్జి, రాష్ట్ర అధికార ప్రతినిధి పరుచూరి భాస్కర రావు, జనసెన రాష్ట్ర కార్యదర్శి అప్పారావు, శివధత్, వీర మహిళలు, కార్యకర్తలు, అభిమానులు, అనకాపల్లి జిల్లా వ్యాప్తంగా గల జనసైనికులు, అభిమానులు తదితరులు

# సుహం సమైక్య హాస్పిటల్‌ను ప్రారంభం




విశాఖపట్నం జనవరి 29 మేజర్‌న్యూస్: అల్లూరి విజ్ఞాన కేంద్రంలో వైజాగ్ సింపోజియ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. మొదటి రోజు ప్రారంభోత్సవానికి బ్యాంక్ ఆఫ్ ఇండియా శ్రీ జ్యోతీశ్వరరావు గారు, ఫిషరీస్ డిపార్ట్మెంట్ నుండి జాయింట్ డైరెక్టర్ షేక్ లా మహమ్మద్ గారు హాజరయ్యారు.ఇంకా ధన్ ఫౌండేషన్ ప్రోగ్రాం లీడర్లు గురు నాథ్ గారు జానకిరామ్ గారు,మదన్ కుమార్ గారు వచ్చారు.అతిధులు మాట్లాడుతూ ధన్ ఫౌండేషన్ 25 సంవత్సరాలుగా పేదరిక నిర్మూలన కోసం పనిచేస్తుంది.ఇప్పటికీ 33,000 మందిని భాగస్వాములను చేయడం జరిగింది.ఆరోగ్య కార్యక్రమా ల్లో భాగంగా మల్కాపురం సుహం సమైక్య హాస్పిటల్ ను ప్రారంభించడం జరిగింది. దీనికిరెడీన్టన్ వాళ్లు సహకారం అందిస్తున్నారు.ఇంకా నీరే ఆధారం కార్యక్రమాన్ని ప్రారంభించి పుస్తకాన్ని ఆవిష్కరించారు,దీనిలో విశాఖపట్నం ఉన్న నీటి గుంటలు, చెరువులు వివరాలు ఉన్నాయి.%జవీ ఖీ=×% నుండి సైంటిస్ట్ శ్రీమతి ఇందిరా గారు మాట్లాడుతూ తీర ప్రాంత ప్రజలకు శిక్షణ కార్యక్రమాలు, ఆడవారికి సాధికారత, చదువు అవసరమని చెప్పారు నూతన సామాజిక క్రమం వైపు వెళ్లాలంటే మన చెడు అలవాట్లను వదిలి మంచివైపు మనతోపాటు మిగిలిన వారిని భాగస్వాములను చేయాలని చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇసుకతోట మేనేజర్ ఉదయ భాస్కర్ రావు గారు, ఆడిటర్ చలపతిరావు గారు,జె ఎస్. ఐ. నుండి శ్రీనివాసరావు గారు నుంచి సెయింట్ జోసెఫ్ కాలేజ్ నుండి శ్రీమతి గాయత్రి గారు, వి. భాస్కర్ గారు,సుహం సిబ్బంది శ్రీమతి లోకమాత , సుహామ్ డాక్టర్లు, నాలుగు సమైక్య ల నుండి బోర్డు లీడర్లు పాల్గొన్నారు

# స్త్రీల జీవితాలలో వెలుగులు

(మొదటి పేజీ తరువాయి)

చంద్రబాబు నెరవేర్చారా..? లేదు.మరి ఈ రోజు మళ్ళీ దొంగ హామీలతో మీ ముందుకు వస్తున్నారు. వారిని నమ్మకండి. మేలు చేసే ప్రభుత్వానికి మరోసారి మద్దతుగా నిలవండి అని మంత్రి ధర్మాన పేర్కొన్నారు.బలగ వద్ద ఏర్పాటు చేసిన సభకు ఆదివారం పేట,బలగ,రిమ్స్ రోడ్,హడ్కో కాలనీ,శాంతినగర్ కాలనీ,బావాజీ తోట,శ్రీకాకుళం రూరల్ మండలం పరిధిలో తండెంవలస, రాగోలు,గూడెం,అలికాం, ఎస్.ఎస్.వలస లబ్ధిదారులు విచ్చేశారు. గార మండలం, ఎంపీడీఓ కార్యాలయం ఏర్పాటు చేసిన సభకు గార,బూరవిల్లి,శాలిహుండం1,2 గ్రామ సచివాలయాల లబ్ధిదారులు,బందరువాని పేట,కళింగపట్నం,కె.మత్స్యలేశం,వమరవిల్లి1,2 సచివాలయాలకు చెందిన లబ్ధిదారులు విచ్చేశారు.

యువనేత ధర్మాన రామ్ మనోహర్ నాయుడు,పిడి డిఆర్డిఏ విద్యాసాగర్, డీసీఎంఎస్ చైర్మన్ గొండు కృష్ణ, మున్సిపల్ కమిషనర్ చల్లా ఓబులేసు, జిల్లా రైతు విభాగం అధ్యక్షులు అంబటి శ్రీనివాస్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ మెంటాడ పద్మావతి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ మార్పు ధర్మ రావు, పట్టణ వైఎస్సార్సీపీ అధ్యక్షులు సాధు వైకుంఠ రావు, ఎంపీపీలు గొండు రఘు రాం, అంబటి నిర్మల శ్రీనివాస్, జెడ్పీటీసీ రుప్పా దివ్య, మార్పు సుజాత, మ మండల అధ్యక్షులు చిట్టి జనార్ధన రావు, పీసా గోపి, ఏఎంసీ చైర్మన్ ముకళ్ల తాత బాబు, వైఎస్సార్సీపీ నాయకులు పొన్నన కుర్మా రావు, మార్పు పృథ్వీ, ముంజేటి కృష్ణ, శుగ్గు మధు రెడ్డి, చల్ల శ్రీనివాస్ రావు, బలగ గణపతి పట్నాయక్, పీసా శ్రీ హరి, బూడ్డ ఎర్రన్న, అరవల రామ కృష్ణ, యాళ్ళ నారాయణ, కొయ్యనా నాగబుషణం తదితరులు పాల్గొన్నారు.

# దేశభక్తిని నింపే 'రామ్' సినిమాను అందరూ చూడండి

## చిత్ర యూనిట్‌తో సినిమా వీక్షించిన ఎంపీ జీవీఎల్




విశాఖపట్నం, జనవరి 29, : దేశభక్తిని నింపే చిత్రం రామ్ (రాపిడ్ యాక్షన్ మిషన్) సినిమాను ప్రతి ఒక్కరూ చూడాలని రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు కోరారు. ఆ సినిమా హీరో సూర్య అయ్యాలతో పాటు బీజేపీ నేతలతో కలిసి చిత్రాలయా ఐనాక్స్‌లో సోమవారం వీక్షించారు. ఈ సినిమా అర్థవంతమైన స్క్రిప్ట్‌తో పాటు గ్రిప్పింగ్ నేరేషన్‌తో ఈ ఏడాది విడుదల్కైన ఉత్తమ చిత్రమిదని ఈ సందర్భంగా జీవీఎల్ కొనియాడారు. చిత్ర యూనిట్‌తో కలిసి హీరో సూర్య అయ్యాల ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి విశాఖ విచ్చేశారు. అనంతరం జీవీఎల్ మాట్లాడుతూ ఉగ్రవాద నిర్మూలన కోసం మన భద్రతా బలగాలు విధి నిర్వహణలో చూపించే అంకితభావం, చేసిన త్యాగాల్ని ఈ చిత్రం చాటిచెప్పిందని కొనియాడారు. అద్భుతమైన నటనా నైపుణ్యాన్ని ప్రదర్శించిన నటుడు సూర్య గురించి జీవీఎల్ మాట్లాడుతూ, శ్రీకాకుళంలో పుట్టి, విశాఖలో చదువుకున్న ఆయనకు ఈ సినిమా మంచి విజయం తెచ్చిపెట్టాలని ఆకాంక్షించారు. డైలాగ్ కింగ్ సాయికుమార్, భాను చందర్ ఈ చిత్రంలో అద్భుతంగా నటించారని, దేశభక్తి ఉట్టిపడేలా చేశారని జీవీఎల్ అన్నారు. ఈ ఏడాది విడుదల్కైన అన్ని సినిమాల కంటే రామ్ సినిమా అత్యుత్తమంగా నిలిచిందని, ఇలాంటి మరిన్ని సినిమాలు రావాలని ఆయన కోరారు.

# వంద మెట్రిక్ టన్నుల మిరియాలు కొనుగోలు

(మొదటి పేజీ తరువాయి)

చేస్తామన్నారు. మిరియాల ఉత్పత్తిలో తగిన నాణ్యతలను పాటించాలని అన్నారు. మిరియాలలో తేమ తక్కువగా ఉండాలని అన్నారు. మిరియాలు సరఫరా చేసిన రైతులకు చెల్లింపులలో ఎటువంటి జాప్యం జరగదని చెప్పారు. ఉద్యాన వన అధికారులు, లైజాన్ వర్కర్లు వచ్చే నెల 1వ తేదీ నుండి 15 వ తేదీ గ్రామాల్లో పర్యటించి మిరియాల రైతులకు అవగాహన కల్పించాలనిఆదేశించారు. రైతులకు ఆదాయం పెరగాలని అన్నారు.మిరియాలు నిల్వ చేయడానికి గిరిజన రైతులకు గోని సంచులను ఉచితంగా సరఫరా చేస్తామన్నార. 10 వేల ఎకరాల్లో కాఫీ కన్సాలిడేషన్కు ప్రతి పాదనలు సమర్పించాలని అన్నారు.మిరియాల నూర్పిడిలో ఆధునిక విధానంస్పైసెస్ బోర్డు సీనియర్ క్షేత్ర అధికారి బి. కల్యాణి మాట్లాడుతు గిరిజన రైతులు తోటల నుండి సేవకరించిన మిరియాల నూర్పిడి లో యంత్ర పరికరాలను వినియోగించాలని సూచించారు. కంకుల నుండి మిరియాలను వేరు చేయడానికి కాళ్లతో తొక్కడం వలన బాక్టీరియా సోకి నాణ్యత తగ్గి పోతుందన్నారు. మిరియాలు నల్లగా ఉంటే మంచిధరపలుకుతుందన్నారు. తేమ పది శాతం ఉండేలా చూడాలని చెప్పారు. లీటరు వెయిట్ 550 గ్రాములు ఉండాలని అన్నారు. పచ్చి మిరియాలను ఒక నిమిషం వేడి నీటిలో ముంచి తీసి ఎండ బెడితే నల్లగా ఉండి మంచి ధర వస్తుందన్నారు.ఈ సమావేశంలో ఐటిడి ఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వేంకటేశ్వరరావు, కాఫీ సహాయ సంచాలకులు ఎన్ అశోక్, కాఫీ బోర్డు డి.డి. రమేష్, జిల్లా వ్యవసాయాధికారి ఎస్. బి. ఎస్. నంద్, జిల్లా ఉద్యాన వన అధికారి రమేష్ కుమార్ రావు 11 మండలాల వ్యవసాయాధికారులు, ఉద్యానవన అధికారులు, లైజన్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# మాట తప్పని మడమ తిప్పని నాయకుడు జగనన్న



భీమునిపట్నం, జనవరి 29, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలతో భీమిలి నియోజకవర్గం శాసనసభ్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 4వ విడత ఆసరా కార్యక్రమం 3వ వార్డు లో ఘనంగా నిర్వహించడం జరిగిందిలి. ఈ కార్యక్రమం కి విచ్చేసిన అవంతి కి నాయకులు సాదర స్వాగతం పలకడం జరిగింది. కార్యక్రమం లో బాగంగా 3వ వార్డు పెద్ద బజార్ నందు చేపలు మార్కెట్ కూరగాయల మార్కెట్ మరియు షాపింగ్ కాంప్లెక్స్ భవనములు పునః నిర్మాణం అంచనా విలువ రూ.149.40 లక్షల జీవియంసి నిధులతో అవంతి చేతులు మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది.అనంతరం కార్యక్రమం ను ఉద్దేశించి అవంతి మాట్లాడుతూ పాదయాత్ర లో ఇచ్చిన హామీలకు గానూ మాట తప్పకుండా మడం తిప్పకుండా కరోనా సమయంలో కూడా సంక్షేమం ఆపకుండా పథకాలు అదించిన నాయకుడు జగనన్న అని,నవ రత్నాల సంక్షేమ పథకాలు అమలు పాలనలో ఒక భాగమైన ఆసరా పథకం ఒకటని,ఈ ఆసరా పథకం మహిళా అక్కాచెల్లెళ్ళు కు ఆర్థిక స్వావలంబన కు ఎంతో ఉపయోగకరంగా ఉంటూ పేద మహిళలకు ఆత్మ గౌరవం తో పాటు ఓ ఊతం లా ఉండి 79 లక్షలు మంది పొదుపు మహిళల జీవితాల్లో సమూల మార్పులు కు శ్రీకారం చుడుతుంది అని,డ్వాక్రా రుణ మాఫీ చేస్తానని చెప్పి 2014 లో అధికారం లోకి వచ్చిన టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు గారు తీరా గద్దెనెక్కాక ఆ హామీ ని తుంగలో తొక్కారు దీనితో ఆ సంఘాలు అన్నీ అప్పుల్లో కూరుకుపోయాయి వీరి దుస్థితిని నాడు పాదయాత్ర లో గమనించిన జగనన్న వైయస్సార్ చేయూత ,ఆసరా ,సున్నా వడ్డీ ,పథకాలు ద్వారా వారి ఆర్థిక కష్టాలు తీర్చి మహిళా అక్కాచెల్లెళ్ళు మనసుల్లో సుస్థిరమైన స్థానాన్ని సంపాదించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారే అని,ఈరోజు 4వ విడత ఆసరా పథకం కింద 3వ వార్డు లో 8కోట్ల 61లక్షల 93 వేల 395 రూ నేరుగా వారి ఖాతాల్లో జమ చేయడం జరిగింది అని,అన్నారు. వాలంటీర్లు పాల్గొన్నారు.

# మహిళలకు మేలు చేసిన జగనన్ననే మళ్ళీ గెలిపించండి
## మాజీ డిప్యూటీ సిఎం ధర్మాన కృష్ణదాస్



సారవకోట/నరసన్నపేట జనవరి 29 (మేజర్ న్యూస్):ఎన్నో సంక్షేమ పథకాలు అమలు ద్వారా మహిళలకు ఎంతో మేలు చేకూర్చిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ గెలిపించుకోవాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి, జిల్లా పార్టీ అధ్యక్షులు, నరసన్నపేట సీనియర్ శాసనసభ్యులు ధర్మాన కృష్ణదాస్ కోరారు. సోమవారం సారవకోట మండలం బొంతు జంక్షన్ పీహెచ్సీ ఆవరణంలో జరిగిన వైయస్సార్ ఆసరా నాలుగో విడత సంబరాల కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... గత ప్రభుత్వం చంద్రబాబు నాయుడు పాలనా కాలంలో మహిళలును మోసం చేసిన ఘనత ఆయనదైతే... మహిళలకు అన్నింటా పెద్దపీట వేయడం ఘనత జగన్మోహన్ రెడ్డి దని ఆయన పేర్కొన్నారు. మహిళలకు అండగా నిలిచిన ముఖ్యమంత్రికి రాష్ట్రంలోని మహిళలు అందరూ అండగా నిలబడి ఫ్యాన్ గుర్తు పై ఓటు వేయాలని ఆయన కోరారు. అనంతరం లిరాష్ట్ర బీసీ సెల్ జోనల్ ఇంచార్జ్ నరసన్నపేట నియోజకవర్గం యువ నాయకులు డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్యలి మాట్లాడుతూ నాలుగున్నర సంవత్సరాల పాలన కాలంలో మేలుచేస్తేనే ఓటు వేయండి అని చెప్పిన దమ్మున్న నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. మాయమాటలు చెప్పి మహిళలను మోసం చేసిన చంద్రబాబు నాయుడుకు విలువైన ఓటుతో తగిన బుద్ధి చెప్పాలి అన్నారు. అనంతరం వైఎస్సార్ ఆసరా 4 విడత చెక్ ను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పార్లమెంటరీ ఇంచార్జ్ పేరాడ తిలక్, డిసిసిబి చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు వరుదు వంశీక్రిష్ణ, పిఏసిఎస్ అధ్యక్షులు గొల్లంకి వెంకట్రావు మార్కెట్ కమిటీ చైర్మన్ పెరుమాళ్ల తవిటినాయుడు, జెసిఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్ వైస్ ఎంపీపీ గునుపురం రామారావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొంగు కొండయ్య, సర్పంచులు సర్పంచులు బాడానా కృష్ణారావు, కొండల బాబురావు, నిక్కు కృష్ణారావు, ఇసాయి షణ్ముఖరావు, పల్లి శ్రీహరి మాస్టారు, సాదు కిరణ్, అనిరుద్రుడు, రంజిత్ కుమార్ , సాగి పల్లి దండాసి, పొన్నాన మోహన్ రావు, మెండ వైకుంఠరావు, కింజరాపు పాపారావు , మండల యూత్ అధ్యక్షులు గద్దిబోయిన గోవిందా, ఎంపీటీసీలు చిట్టాలపాడు విజయ్ కుమారి ,చంచల సింహాచలం, ఎంపిటిసి ప్రతినిధి పల్లి కృష్ణారావు , జే సి ఎస్ కన్వీనర్ నక్క తులసీదాస్, పారాచెల్లి తేజేశ్వరరావు, గొరిల్లా ఢిల్లీ రావు, కాళ్ల సింహాచలం, పొన్నానా మోహన్ రావు, వెలమల సింహాచలం, రోనంకి ప్రభావతి, రావాడ భాస్కరరావు, రెడ్డి పాపయ్య, మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పక్కా స్కెచ్‌తో ల్యాండ్ లెవెలింగ్

### ప్రభుత్వ భూమిని గుడివాడ గ్యాంగ్ బారి నుంచి కాపాడాలి
### - మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ

**అనకాపల్లి, జనవరి 29, మేజర్‌న్యూస్:** అనకాపల్లి మండలం పిసినికాడ పంచాయతీలో మంత్రి గుడివాడ అమర్నాథ్ వైకాపా గ్యాంగ్ చేస్తున్న 80 ఎకరాల డీ పట్టా భూముల కబ్జాపై గ్రామ ఉప సర్పంచ్ బెజవాడ చంద్రకళతో కలసి మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ, టీడీపి నాయకులు





సంయుక్తంగా జిల్లా కలెక్టర్ కీ సోమవారం స్పందన కార్యక్రమంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పీలా గోవింద్ మాట్లాడుతూ అధికార పార్టీ అడ్డగోలు ఆక్రమణలను అరికట్టాలన్నారు. పక్కా స్కెచ్ తోన్ ల్యాండ్ లెవెలింగ్ చేస్తున్నారని, అన్ని ఆధారాలను ఆర్టిఐ ద్వారా సేకరించామని తెలిపారు. అన్ని వివరాలను ఆధారాలతో సహా జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులో అందజేస్తామన్నారు. ప్రభుత్వ భూమిని గుడివాడ గ్యాంగ్ బారి నుంచి కాపాడాలని, ప్రభుత్వ భూమికి నకిలీ పట్టాలు సృష్టించి భూ కబ్జాలకు పాల్పడిన వారిపై, వారికి సహకరిస్తున్న రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకోవాలని, నిజమైన రైతులకు న్యాయం చేయాలని కోరారు. అలాగే అనకాపల్లి నియోజకవర్గ తుది ఓటరు జాబితాలోని అవకతవకలపై కూడా స్పందనలో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో మళ్ళ సురేంద్ర, నారిపిన్ని చంద్ర శేఖర్, పిసినికాడ గ్రామ పంచాయతీ నాయకులు బెజవాడ మస్తాన్(బాబ్జీ), మండల టీడీపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు

## వేర్వేరు ప్రదేశాలలో గంజాయి పట్టివేత



జి.మాడుగుల.జనవరి 29. మేజర్‌న్యూస్:మండలంలో వేర్వేరు ప్రాంతాల నుండి పోలీసులకు వచ్చిన సమచారం తో గంజాయి పట్టుకున్నారు. పేద లోచాలి పంచాయతీ సిందుగుల గ్రామంలో గెమ్మెలి చిరంజీవి అనే వ్యక్తి మైదాన ప్రాంతాలకు అక్రమంగా తరలించడానికి సిద్దంగా ఉన్న 130 కిలోల ఎందు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. చిరంజీవిపై కేసు నమోదు చేసి సోమవారం కోర్టుకు హాజరు పరిచారు. అలాగే మండల కేంద్రంలో సోమవారం ఉదయం 10 గంటలకు జి ఎం కొత్తూరు జంక్షన్ వద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు బైకులు తో పాటు ముగ్గురిని అరెస్ట్ చేశారు. వీరి వద్ద నుండి రెండు గోని సంచులలో గంజాయి, ను స్వాధీనం చేసుకొని వీరిని అదుపులోకి తీసుకొని విచారించగా గూడ బంగారు రాజు , తెర్వాడ హనుమంతరావు, తో పాటు మరో మైనర్ మైనర్ బాలుడు కొండెములు గ్రామం, కుంతుర్ల పంచాయితీ, పెద్దబయలు మండలం చెందినవారుగా నిర్ధారించి కేసు నమోదు చేసినట్టు ఎస్సై శ్రీనివాస్ రావు తెలిపారు. వీరి వద్ద 15 కిలోల గంజాయి స్వాధీనం చేసుకొని సీజ్ చేసామని ఆయన తెలిపారు.

## దేవాలయాల అభివృద్ధికి 10 కోట్ల 40 లక్షలు మంజూరు



చోడవరం, జనవరి 29, మేజర్ న్యూస్- చోడవరం నియోజకవర్గం లో దేవాలయాల అభివృద్ధికి10 కోట్ల 40 లక్షల రూపాయల నిధులను టీటీడీ నుండి మంజూరు చేయడం జరిగిందని ప్రభుత్వ విప్పు, ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ అన్నారు. స్థానిక విలేకరులతో సోమవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని 150 దేవాలయాల అభివృద్ధికి గతంలో ప్రతిపాదనలు పంపించడం జరిగిందని, దీనిలో భాగంగా 104 దేవాలయాల నిధులు మంజూరయ్యాయని, మొదటి విడతగా 15 దేవాలయాల అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఎండోమెంట్ కమిషనర్ రాజారావు, ఈవో ఎస్ వి వి సత్యనారాయణ, ఎంపీపీ గాడి కాసు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏడువాక సత్య రావు, వైసిపి మండల పార్టీ అధ్యక్షులు దొడ్డి వెంకటరావు( డి వి ఆర్) బొడ్డేడ సూర్యనారాయణ, ఒరుగంటి నెహ్రూ, వెంపలి ఆనందేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### శిథిలమైన అచ్యుతాపురం
## అనకాపల్లి రోడ్డు పునర్నిర్మించాలి
### ప్రమాదాలు నివారించి ప్రజల ప్రాణాలు కాపాడాలి - సిపిఎం పార్టీ



అనకాపల్లి, జనవరి 29, మేజర్ న్యూస్: శిథిలమైన అచ్చుతాపురం - అనకాపల్లి రోడ్డు ను పునర్నిర్మించాలని, ప్రమాదాలు నివారించి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిపిఎం పార్టీ అద్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద సోమవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాధం మాట్లాడుతూ అచ్యుతాపురం నుండి అనకాపల్లి వెళ్లే రోడ్డులో ఎస్ఈజెడ్, ఎన్ఏఓబి, ఫార్మాసిటీల కారణంగా రోజుకు వెయ్యి బస్సులు, లారీలు తిరుగుతూ రద్దీ విపరితంగా పెరిగి గుంతలు పడిపోయాయన్నారు. ఓవైపున భారీ వాహనాలు మరోవైపు ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఈ రోడ్డు అధ్వానంగా తయారైందనీ, ప్రయాణికులు నిత్యం ప్రమాదాలు గురై అంగవైకల్యం చెందుతున్నారాన్నారు. ప్రాణాలు సైతం కోల్పోతున్నారనీ, ద్విచక్ర వాహనాలు, ఆటోలు పాడైపోతూ ఆర్థిక నష్టానికి గురవుతున్నారన్నారు. అత్యవసర సమయాల్లో గర్భిణీ స్త్రీలు, పేషెంట్లు, వృద్ధులు, రైతులు, ప్రజల బాధలు వర్ణానాతీతంగా ఉందని, ఈ రోడ్డు బాగు చేయాలని అనేక సార్లు ఎంపీ, ఎమ్మెల్యే, ఆర్ అండ్ బి, అధికారులకు మొరపెట్టుకున్న పట్టించుకోలేదనీ, గట్టిగా గొడవ చేస్తే అరకొర రిపేర్లు చేసి క్రషర్ బుగ్గితో తాత్కాలికంగా గోతులు కప్పి ప్రజాధనాన్ని కాంట్రాక్టర్స్ కాజేస్తున్నారు అని అన్నారు. అధికారులు, అధికార పార్టీ నేతలు మొక్కుబడిగా రిపేర్లు చేస్తున్నారు తప్ప శాశ్వత పరిష్కారం చేయడం లేదు అని, ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని విడనాడి యుద్ధ ప్రాతిపదికన అచ్చుతాపురం - అనకాపల్లి రోడ్డును నాణ్యతా ప్రమాణాలతో వేసి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, ప్రమాదాలును నివారించి ప్రజల ప్రాణాలను కాపాడాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తున్నది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం అచ్చుతాపురం కార్యదర్శి ఆర్. రాము, అనకాపల్లి మండలం కమిటీ కన్వీనర్ గంటా శ్రీరామ్, కె రామ సదాశివరావు, కర్రి అప్పారావు, సిపిఎం అచ్చుతాపురం సీనియర్ నాయకులు ఎన్. బ్రమ్మాజీ, మునగపాక సిపిఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### వైసీపీ నాయకుల మాటలను
# నమ్మి మరోసారి మోసపోవద్దు
### వైసీపీ ప్రభుత్వంపై తీవ్ర ఆరోపణలు చేసిన శ్రీభరత్.



పద్మనాభం,జనవరి29,మేజర్ న్యూస్: రానున్న ఎన్నికలలో వైసీపీ నాయకుల మాయమాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని విశాఖ పార్లమెంటు నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ ఎం.శ్రీ భరత్ ప్రజలకు హితబోదచేసారు. సోమవారం రాత్రి మండల టీడీపీ అధ్యక్షుడు కె.రమణ ఆధ్వర్యంలో కోరాడ గ్రామంలో ఏర్పాటు చేసిన బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిధిగా పాల్గని మాట్లాడారు. సి.ఎం.జగన్ ఇప్పటికే లక్షల కోట్లు అప్పులు చేయడంతో రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, ఉద్యోగాలు లేక నిరుద్యోగులు నిరాదారమయ్యారని ఆయన ఆరపించారు. దీంతో పక్క రాష్ట్ర నాయకులు నవ్విపోతున్నారని అన్నారు. పరిపాలనపై అవగాహన ఉన్న చంద్రబాబు సి.ఎం.ను చేస్తే రాష్ట్రం అభివృద్ధి అవుతుందని అన్నారు. ఈ సందర్భంగా కోరాడలో సీనియర్ నాయకుడు గెద్దప్రసాదు, మహిళలు ,రైతులు, యువకులు ఘనంగా స్వాగతం పలుకుతూ హారతలు ఇచ్చి తిలకం దిద్దారు. అలాగే కోలాటం చేసిన చిన్నారులను ఆయన అభినందించారు. ఇంటింటికి తరిగి టీడీపీ హామీల కరపత్రాలను పంపిణీచేసారు. ఈ కార్యక్రమంలో భీమిలి ఇన్ చార్జి రాజుబాబు, మాజీ జెడ్పీటీసీ దాము, రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షరాలు లీలావతి, నాయకులు ప్రసాదు,గంగరాజు, రమణ, అప్పలనాయుడు, ఎర్రినాయుడు, సుమంత్,పాల్గొన్నారు.



## అడ్డూరులో ఘనంగా గాదెలమ్మ తీర్థ మహోత్సవం



చోడవరం జనవరి 29, మేజర్ న్యూస్- మండలంలోని అడ్డూరు గ్రామ ప్రజల ఆరాధ్య దైవం గాదేలమ్మ వారి తీర్థ మహోత్సవం సోమవారం ఘనంగా జరిగింది. ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం జిల్లాస్థాయి ఎడ్ల బండి పరుగు పందాలను నిర్వహించి విజేతలకు నగదు బహుమతులు అందజేశారు. రాత్రి సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా డాన్స్ బేబీ డాన్స్, గయోపాఖ్యానం, శ్రీరామాంజనేయ యుద్ధం పౌరాణిక కార్యక్రమాలను నిర్వహించారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## గిరిజన హక్కులు చట్టలపై గిరిజనులకు అవగాహనా అవసరం
### యువత చైతన్యం కావాలి -సిఐడి డిఎస్పి ఎం.ఎన్. భూపాల్




**పాడేరు, జనవరి29, మేజర్‌న్యూస్:** షెడ్యూల్ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజనులకు ప్రత్యేక హక్కులు చట్టాలను రాజ్యాంగంలో ప్రత్యేకంగా రూపొంది ఉన్నప్పటికీ వాటిపై గిరిజనులకు అవగాహనా లేక తీవ్ర ఇబ్బందులకు గురౌతున్నారని. హక్కులు -చట్టలపై అవగాహనా అవసరమాని, యువత చైతన్య పెంపొందించు కోవాలని సిఐడి. డిఎస్పి ఎం. ఎన్. భూపాల్ అన్నారు.సిఐడి ఆధ్వర్యంలో స్థానిక మండల పరిషత్ సమావేశం మందిరంలో షెడ్యూల్ తెగల హక్కులు - చట్టాల పై విద్యార్థుల కు అవగాహనా సదస్సును నిర్వహించారు.ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... గిరిజనులకు ఎస్ సి /ఎస్ టి అట్రాసిటీ కేసుల నమోదు చట్టం, గిరిజనుల భూముల రక్షణ భూ బదలాయి%మా%పు 1/70 చటం,పిసా చట్టం,షెడ్యూల్ కులాల, తెగల అత్యాచార నిరోధక చట్టం, అటవీ హక్కుల చట్టం,విద్య హక్కుచట్టం, గ్రామాల అభివృద్ధి కి సంబందించిన పంచాయతీ రాజ్ చట్టం,ఇలా అనేక చట్టాలు గిరిజనులకు పొందు పరిచి వున్నప్పటికి కేవలం వీటి పై చైతన్యం లేకే హక్కుల ను కోల్పోతున్నారని, భారత దేశం లో సుమారు 710 గిరిజన తెగలు ఉంటే కేవలం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో షెడ్యూల్ తెగ లకు 35 గిరిజన కులాలు ఉందని అన్నారు. వీటిలో మన రాష్ట్రంలో కొండ రెడ్డి, సవర, పోర్జ, గదబా, చెంచు, కొందు అదిమాగిరిజనులు వెనుక బడి అనాగరికులుగా, తక్కువ అక్షరాష్యత, ఆర్థికంగా వెనకబడి ఉండడం, పూర్వ వ్యవసాయ పద్ధతులు అవాలంభించడం భౌగొలిక ఒంటరి తనంగా జీవించడం లాంటి జీవన శైలి నేటికీ సాగుతుందని ఇదంతా కేవలం తమకున్న చట్టాల పై అవగాహనా లేకపోవడమే ప్రదానకారణమన్నారు. స్థానిక ఎం ఆర్ ఓ త్రినాధ్ మాట్లాడుతూ... ముక్యంగా చదువుకు దూరం కావడం, ఆర్థిక పరిస్థితి బాగులేక పోవడం, భౌగొలిక స్థితి పై చాతన్యం లేకపోవడం, రాజంగ్యం కల్పించిన ఓటు హక్కు నమోదు, ఓటు హక్కు వినియోగం, లాంటి వాటిపై అవగాహ నాపెంపొందించుకోకపోవడమే ఇందుకు కారణమని అన్నారు. గిరిజన సంఘం నాయకులు సుందర్ రావు, గిరిజన సమాఖ్య నాయకులు రాధాకృష్ణ మాట్లాడుతూ....సి ఐ డి అధికారులు గిరిజనుల పట్ల చక్కటి అవగాహనా కార్యక్రమం ద్వారా చట్టాలు -హక్కుల పై అవగాహనా కల్పించడం సంతోషంగా ఉందని, ఇటువంటి కార్యక్రమాలు మారుమూల గ్రామాల సైతం నిర్వహిస్తే గిరిజనులకు మేలు జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమం లో డిప్యుటీ డైరెక్టర్ కొండలరావు, ఎం పి డి ఓ నవీణ్, ఎస్ ఐ లక్ష్మణ్ రావు తో పాటు సి ఐ డి ఎస్ ఐ పి వి అప్పారావు, హెడ్ కానిస్టేబుల్ ఆర్. మధుసూదన్ రావు, కానిస్టేబుల్ హేమలత,తో పాటు విద్యార్థులు, ఉద్యోగస్తులు,తదితరులు పాల్గొన్నారు

## పిల్లల్లో పౌష్టికాహార ఇబ్బందులు తలెత్తకుండా చూడండి
### రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు సీతారాం



**ఆనందపురం జనవరి 29 మేజర్ న్యూస్** సోమవారం విశాఖ జిల్లా ఆనందపురం మండలం గిడిజాల లో ఆకస్మిక పర్యటన జరిపిన సీతారాం వివిధ అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం తీరుతెన్నులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సీతారాం మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ కేసలి అప్పారావు సారథ్యంలో యావత్ కమిషన్ సభ్యులు పిల్లల్లో పౌష్టికాహార లోపాలను సరిదిద్దేందుకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో అవగాహన కార్యక్రమాలు,ఆకస్మిక తనిఖీలు,పర్యటనలు జరుపు తున్నట్టు తెలిపారు,కోడి గుడ్డు బరువు,పాలు సరఫరా, బాలామృతం పంపిణీ,తదితర నాణ్యతా అంశాలపై దృష్టి సారిస్తున్నామని అన్నారు,నిర్లక్ష్య ధోరణితో వ్యవహరించే వివిధ శాఖల సిబ్బంది,అధికారులపై క్రమశిక్షణ చర్యలుకు సిఫారసులు చేయనున్నట్టు తెలిపారు,అంతిమంగా పిల్లల్లో పౌష్టికాహార లోపం లేకుండా ఆరోగ్య వంతమైన బాలల సమాజ స్థాపనకు తమ కమిషన్ నిర్విరామ కృషి చేస్తున్నట్టు తెలిపారు

## పివిటిజిల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి సారించండి
### జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



**పాడేరు,జనవరి 29,మేజర్ న్యూస్ :** పివిటి జిలకు సౌకర్యాల కల్పన దిశగా ప్రత్యేక దృష్టి సారించి సర్వేచేయాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ ఎంపిడిఓలను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టర్ కేంప్ కార్యాలయం నుండి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టర్ పివిటిజి సర్వే, ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ పై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పివిటిజిల వద్ద సరైన డాక్యుమెంట్లు లేనందున ప్రభుత్వ పథకాలు అందుకోలేక పోతున్నారని, వారికి అవసరమైన బర్త్, ఆదార్, కేస్ట్, ఇన్కమ్ తదితరి ధ్రువీకరణలు అందజేయాలని ఆదేశించారు. పివిటిజిలకు గృహాలు వారి గ్రామాలకు విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. అందులో భాగ0గా, మరో రెండు నెలలలో ఆయా గ్రామాలకు విద్యుత్ సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు.రిఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీలో సరిగా స్పందించని అడ్డతీగల, రాజవొమ్మంగి, గంగవరం ఎంపిడిఓలకు షో కాజ్ నోటీసులు జారీచేయాల్సిందిగా రంపచోడవరం ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారిని ఆదేశించారు. కొత్తగా సుమారు లక్షా 13 వేల ఆరోగ్యశ్రీ కార్డులు వచ్చాయని వాటిని వెంటనే పంపిణీ చేయాలని ఆదేశించారు. ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు ప్రాధమిక ఆరోగ్య కేంద్రాలు సందర్శించాలన్నారు. పోలింగ్ కేంద్రంలో లేదా పరిసర ప్రాంతంలో ఒక రాత్రి నలుగురు సిబ్బంది స్టే చేయగలిగే అవకాశాలు పరిశీలించాలని ఎంపిడిఓలను ఆదేశిచారు. ఐతే ఆ ఇల్లు, ఎటువంటి రాజకీయ పార్టీల ప్రతినిధులకు చెందినదై ఉండకుండా చూడాలన్నారు. ఈ వీడియో సమావేశంలో ఆయా ఐటిడిఎల ప్రాజెక్ట్ అధికారులు వి.అభిషేక్, సూరజ్ గనోరే, చైతన్య, డిఎల్డిఓలు, ఎంపిడిఓలు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న వయసులో ఉద్యమ నేతకు ఎంత కష్టం
### కిడ్నీ పెల్యూర్ తో కెజిహెచ్ లో చికిత్స-కిడ్నీ మార్పుకు రూ 7లక్షలు ధన సహాయం కోసం ఎదురు చూపులు






**పాడేరు,జనవరి 29,మేజర్ న్యూస్ :** గిరిజన బిడ్డగా పుట్టి గిరిజనులకు (తమ వారికి )నా వంతు ఏదో చేయాలనే కసి, పట్టుదల,చదువులు సాగిస్తూనే ఉద్యమానికి శ్రీకారం చుట్టాడు. ఉద్యమ స్పూరితో అరెస్టులకు భయపడకుండా ఎన్నో ఉద్యమాలు చేసి పదిమంది మన్ననాలు పొందాడు. జెఎసి లో కీలకంగా వ్యాహరిస్తూ తనదైన శైలిలో విద్యార్థులకు ఉద్యమ స్పూరి నింపి గిరిజన హక్కులయితేనేమి, విద్యార్థుల సమస్యలపై పరిష్కరానికి పోరాటాల కైతేనేమి ముందుండి చమత్కారంగ అధికారులతో మాట్లాడే దమ్ము దైర్యం ఉన్న గిరిజన ఉద్యమ నేతకు ఎంత కష్టం వచ్చిందంటే చెప్పడానికి కూడా బాధేస్తుంది. ఉద్యమానికి పిలుపునివ్వడమే తడువు ముందుండే ఉద్యమ నేత కెజిహెచ్ లో మంచం పై పడి కిడ్నీ వ్యాధితో ప్రాణ పోరాటం చేస్తూ విగత జీవిగా పడి ఉండడం పలువురి హృదయాలను కలచివేస్తూ కంతతడి పెట్టిస్తున్న హృదయ విధారక గాదా ఇది..... దీనికి సంబందించిన పూర్తి వివరాలు ఇలా ఉంది...అల్లూరి జిల్లా, పెదబయలు మండలం, అతి మారుమూల గ్రామానికి చెందిన బూడిదే సుమన్ చదువుకై పాడేరు వచ్చి తాను చదువుతూనే జి ఎస్ యు లో చేరి తన ఉద్యమ కేరిర్ ను ముందుకు సాగ నంపి గిరిజనేతరులకు గిరిజనులకు మధ్య పెద్ద ఎత్తున పోరాటం జరిగే సందర్బంలో విద్యార్థి నాయకునిగా ముందుండి ఉద్యమని నడిపించి జె ఏ సి లో సుస్థిర స్థానం సంపాదించుకొన్నాడు.ఇదే స్పూరితో ముందుకు వెళ్లే క్రమంలో ఆరోగ్యం లేక ఆసుపత్రికి వెళ్లి చికిత్స పొందుతున్నప్పటికి కాలా క్రమేపి ఆరోగ్యం క్షిణించడం తో మెరుగైన వైద్యం కోసం విశాఖ కె జి హెచ్ కు వెళ్లి అన్ని రకాల వైద్య పరీక్షలు చేస్తే గుండెలు పగిలే వార్తను వైద్యులు ధ్రువీకరణ చేసి కిడ్నీ పెల్యూర్ అయిందని, తక్షణమే కిడ్నీ మార్చాలని లేదంటే ప్రాణానికే ముప్పని తెల్చారు. ఈవిషయం నేరుగా కుటుంబం సభ్యులు సుమన్ కు చెప్పలేక, ఆర్థిక ఇబ్బంది నడుమ కొట్టుమిట్టడుతూ మానసిక ఆవేదనతో కుటుంబం సభ్యులు తల్లాడిల్లీ పోతున్నారు. రోజులు గడుస్తున్న నాటికీ ఆరోగ్యంక్షినిస్తూ వస్తుంటే వైద్యులు నేరుగా సుమన్ తోనే చెప్పాలిన పరిస్థితి రావడంతో ఒక వైపు ప్రాణపాయస్థితి చేతిలో చిల్లి గవ్వ లేని పరిస్థితి, దారులన్నీ ముసుకు పోయి%శీ%ది..ఈ విషయం తెలుసుకొన్న ఒక వ్యక్తి దేవుడి రూపంలో వచ్చి ఒక కిడ్నీ స్పాన్సర్ చేస్తాను సుమన్ లాంటి ఉద్యమ నేత బ్రతకాలి పది మందికి ఉపయోగ పడాలని ముందుకు వచ్చిన దానికి అయ్యే ఖర్చు అక్షరాలు రూ 7 లక్షలు.. ఇంత మొత్తంలో డబ్బులు లేక తల్లాడిలీ పోతు ధన సహాయం కోసం ఎదురు చుతున్న పరిస్థితి... దాతలు ఎవరైనా ముందుకు వచ్చి ఆర్థిక సహాయం చేసి ఉద్యమ నేతను ప్రాణ బిక్ష పెట్టి ప్రాణాలు రక్షివచ్చాలాని అటు కుటుంబం సభ్యులు ఇటు గిరిజన విద్యార్థులు, స్నేహితులు, అందరు కోరుతున్నారు. సుమన్ కు ఏమి జరగకూడదని గిరిజనులంత ఆ భగవంతుడ్ని కోరుతున్నారు

## కంగ్రాట్స్ మెగాస్టార్ మిత్రమా!
### ఆల్ ది బెస్ట్ ఫర్ ఎలక్షన్స్ బైరా...



అనకాపల్లి, జనవరి 29, మేజర్ న్యూస్: మెగాస్టార్ చిరంజీవి కి దేశ అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ వరించిన సందర్భంగా బైరా దిలీప్ చక్రవర్తి సోమవారం చిరంజీవి ని వారి నివాసంలోనే కలిసి సన్మానించారు. ఈ సందర్భంగా చిరంజీవి తన ఆత్మీయ కుటుంబ సభ్యుడైన బైరా దిలీప్ చక్రవర్తి ని రానున్న ఎన్నికల్లో విజయం సాధించాలని ఆకాంక్షిస్తూ శుభాశీస్సులతో, ప్రేమతో దీవించారు.

## జీడి మామిడి గిరిజన రైతులకు ఈ క్రాఫ్ చేయాలి



**దేవరాపల్లి, జనవరి 29 మేజర్‌న్యూస్ :** మండలంలోని వాలాబు గిరిజన ప్రాంతాల్లోనీ పేద గిరిజన రైతులు సాగుచేస్తున్న జీడి మామిడి తోటలు వెంటనే ఈ క్రాప్ నమోదు చేయాలని గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బిటి దొర డిమాండ్ చేసారు. సోమవారం వాలాబు పంచాయతీలో గిరిజనులుతో కలిసి జీడితోటలు పరిశీలించారు.అనంతరం మాట్లాడారు. గిరిజనులకు పోడు భూములు పట్టాలు సుమారు 1800 పట్టాదారులు ఉన్నారని, వారికి ఉపాధి హామీ పథకంలో 100 రోజులు కాకుండా అదనంగా 50 రోజులు పెంచారని, పెంచిన ఆ 50 రోజులు పనిని జీడి మామిడి తోటల్లో( జంగిల్) తుప్పలు తొలగించడానికి ఇవ్వాలని గిరిజన రైతులు కోరారు. వెంటనే గిరిజన రైతులకు 50 రోజుల పని తుప్పలు తొలగించుటకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జీడి మామిడి రైతులకు పండిన పంటను రైతు భరోసా కేంద్రాల ద్వారా కోనుగోలు చేయాలని, పంటలకు ఈక్రాప్ నమోదు చేయాలని కోరారు. సమస్యలు పరిష్కారం చేయకుంటే మండల కేంద్రంలో నిరసన కార్యక్రమాలు చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇరటా దేముడు, మజ్జి ఎర్రయ్య, బలిజ నాగేశ్వరరావు, మహిళలు గిరిజన రైతులు పాల్గొన్నారు.

## టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి

### మాజీ శాసన సభ్యులు బగ్గు రమణమూర్తి



**నరసన్నపేట, జనవరి 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలో బాబుస్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా తిరుమల వీధి, మేధర వీధి, బొంతల వీధి, పరిధిలో ఇంటింటా ప్రచారం నిర్వహించినమాజీ ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి. తెలుగుదేశం పార్టీ ఇచ్చిన మినీ మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటా వివరిస్తూ గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని, సంక్షేమాన్ని అభివృద్ధిని ప్రజలకు అందించగలిగే నాయకుడు చంద్రబాబు మాత్రమేనని, ప్రజలందరూ చంద్రబాబుకు అందగా ఉండి రాష్ట్ర భవిష్యత్తుకు మీ వంతు సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. జనసేన టిడిపి ఉమ్మడి కార్యాచరణతో ప్రజలకు మేలు జరుగుతుందని ప్రజలందరూ ఇరు పార్టీలను ఆదరించాలని రమణమూర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పిలుస్తుంది..రా.. కదలి రా.. నినాదంతో వైసీపీ పార్టీని వీడీ -టీడీపీలో చేరిన వైసీపీ కార్యకర్త బోడల రవీంద్రనాథ్ ఠాగూరుకు రమణమూర్తి తెలుగుదేశం పార్టీ కండువ వేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు శిమ్మ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్, క్లస్టర్ ఇంచార్జ్ గొద్దు చిట్టిబాబు, పట్టణ పార్టీ అధ్యక్షులు కింజరాపు రామారావు, మాజీ ఎంపీటీసీ జామి వెంకటరావు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రహదారి భద్రత పై అవగాహన సదస్సు




**శ్రీకాకుళం, జనవరి 29, మేజర్‌న్యూస్:** రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా సోమవారం శ్రీకాకుళం జిల్లా రవాణా శాఖ వారి ఆధ్వర్యంలో శ్రీకాకుళం-1 డిపో గ్యారేజి ఆవరణలో గల సమావేశ మందిరము నందు డ్రైవర్లకు, గ్యారేజి సిబ్బందికి, విద్యార్థిని, విద్యార్థులకు 'రహదారి భద్రత' అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీకాకుళం జిల్లా డిటిసి, శ్రీమతి. మంగా దేవి గారు విచ్చేశారు. శ్రీ.గంగాధర్, శ్రీకాకుళం 1 2వ డిపో మేనేజర్లు, సూపర్వైజర్లు, కార్యాలయ సిబ్బంది, సెక్యూరిటీ సిబ్బంది, డ్రైవర్లు, గ్యారేజీ సిబ్బంది, అన్ని అసోసియేషన్ల ప్రతినిధులు, కాకినాడ శ్రీ ఆదిత్య కళాశాల విద్యార్థిని, విద్యార్థులతో పాటు ఆటో డ్రైవర్లు హాజరైనారు. కార్యక్రమానంతరం విజేత ఐ హాస్పిటల్స్, శ్రీకాకుళం వారు సిబ్బందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు.

## గార'లో టిడిపి ఇంటిగ్రేడ్ శిక్షణ



**శ్రీకాకుళం/గార, జనవరి 29, మేజర్‌న్యూస్:** పార్టీ విజయానికి కృషి అవసరం ఎన్నికల నిర్వహణ సక్రమంగా జరిగేలా చూడాలని శ్రీకాకుళం పార్లమెంటరీ తెదేపా ఇంటిగ్రేటెడ్ ట్రైనింగ్ ప్రోగ్రాం శిక్షకుడు కత్తిరి వెంకటరమణ అన్నారు. శ్రీకూర్మం ఆదిత్య కల్యాణ మండపం లో గార మండలం క్లస్టర్, యూనిట్ బూత్ లెవెల్ ఏజెంట్స్ మరియు మహిళలుకు సోమవారం ఉదయం 10-00గంటల నుండి తెదేపా శ్రేణులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా సకత్తి'రి వెంకటరమణ మాట్లాడుతూ తెదేపా జాతీయ అధ్యక్షుడు చంద్రబాబునాయుడు భవిష్యత్తు ప్రణాళికకు సంబంధించిన అంశాలను ఇంటింటికీ తీసుకెళ్లి పార్టీ విజయానికి అందరూ కృషి చేయాలన్నారు. అర్హులైన ఓటర్లు అందరూ ఓట్ల జాబితాలో ఉండేలా చూడాలని, అనర్హుల ఓట్లను తొలగించేలా చూడాలన్నారు. బిఎస్బిజి పొలిటికల్ మరియు యాప్ ఎన్రోల్మెంట్ ,ఓటర్ వెరిఫికేషన్ పొలిటికల్ టెక్నికల్ కేఎస్ఎస్ నియామకం, మన టిడిపి యాప్ తదితర అంశాలు పై సమగ్రంగా శిక్షణ ఇచ్చిన వెంకటరమణ. ఈ శిక్షణ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు లోపింటి రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి జల్లు రాజీవ్,క్లస్టర్ ఇంచార్జి లు పొట్నూరు కృష్ణమూర్తి, అంబటి చక్రధర్, తెలుగుయువత అధ్యక్షులు కైబాడీ.రాజు, మాజీ ఏఎంసి అధ్యక్షులు కోరాడ వెంకట్రావు, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గోర సురేష్, ముఖ్య నాయకులు మరియు మహిళలు పాల్గొన్నారు.

## క్రీడాకారుడు మణికంఠకు సన్మానం

**నరసన్నపేట, జనవరి 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం గుండువిల్లిపేట గ్రామానికి చెందిన లబ్బ మణికంఠ జాతీయస్థాయి బ్యాడ్మింటన్ క్రీడాకారుడుగా గుర్తింపు పొందడంతో సన్మానించిన మాజీ ఉపముఖ్యమంత్రి ధర్మాన కృష్ణ దాస్. నరసన్నపేట కళాశాల మైదానంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించిన ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో పాల్గొని విజయం సాధించిన క్రీడాకారులకు బహుమతులు అందజేయడానికి ముఖ్యఅతిథిగా హాజరైన నరసన్నపేట శాసనసభ్యులు ధర్మాన కృష్ణ దాస్ కు అధికారులు మణికంఠ క్రీడా ప్రతిభ గురించి తెలియజేయగా వెంటనే మణికంఠను సాలువతో సన్మానించి, మెమోంట్ అందజేశారు. నరసన్నపేట కీర్తిని జాతీయస్థాయిలో ఇనుమడింపజేసిన మణికంఠ క్రీడల్లో ఉత్తమ ప్రతిభ చూపాలని ఆకాంక్షించిన కృష్ణదాస్. మణికంఠ ఎనిమిదవ తరగతి నుంచి బ్యాడ్మింటన్ పోటీలకు హాజరవుతూ వివిధ పోటీలలో పాల్గొన్నారు. 9వ తరగతిలో మొదటిసారి రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ క్రీడా పోటీల్లో పాల్గొని ద్వితీయ స్థానాన్ని, 10వ తరగతిలో సబ్ జూనియర్ క్రీడా పోటీలకు కర్నూలు జిల్లా మహానందిలో శ్రీకాకుళం జిల్లా తరఫున ప్రథమ స్థానానికి పొంది బెస్ట్ ప్లేయర్ అవార్డును పొందాడు. చత్తీస్గఢ్ రాష్ట్రంలో జరిగిన రాష్ట్రస్థాయి పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టుకు ప్రథమ స్థానం సాధించి పెట్టిన మణికంఠ, ఇటీవల జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. మణికంఠ క్రీడా ప్రతిభకుపలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో నరసన్నపేట ఎంపీపీ ఆరంగి మురళీధర్, మేజర్ పంచాయతీ సర్పంచ్ బురల్లి శంకర్, ఎంపీడీవో బి. మధుసూదనరావు, వైఎస్ఆర్సిపి నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

### క్రీడాకారునికి అభినందించిన

## సర్పంచ్ బురల్లి శంకర్



**నరసన్నపేట, జనవరి 29, మేజర్‌న్యూస్:** జాతీయస్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్లో ప్రథమ స్థానంలో నిలిచిన ఎల్. మణికంఠ ను అభినందించిన నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ శంకర్. నరసన్నపేట పట్టణ పేరును జాతీయ స్థాయిలో ఇనమడింపజేసిన మణికంఠ మరెన్నో విజయాలు సాధించి తన ప్రతిభను చాటాలని కాంక్షిస్తూ అభినందనలు తెలియజేస్తూ 5000 రూపాయలు విలువ చేసే బ్యాడ్మింటన్ బ్యాట్ ను బహుమతిగా అందజేసిన సర్పంచ్ శంకర్. ఈ కార్యక్రమంలో ఎ ఎస్. ఐ తులసి నాయుడు, పిఈటి మధుసూదనరావు, బి సాయికుమార్ పాల్గొన్నారు.

### ఎస్.వి.సి.టి ఆధ్వర్యంలో

## మోడల్ స్కూల్‌కు మొక్కలు



**నరసన్నపేట, జనవరి 29, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని స్వామి బాబు వజ్రమ్మ చారిటబుల్ ట్రస్ట్ వారు ఈదలవలస ఏపీ మోడల్ స్కూల్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు 30 వేల రూపాయలు విలువచేసే 350 మొక్కలను పాఠశాల ఆవరణలో ఎస్ వి సి టి ప్రతినిధులు పాఠశాల ప్రిన్సిపల్ పైడి ప్రవీణ ఉపా ధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు మొక్కలు నాటే కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కళాశాల ప్రిన్సిపల్ పైడి ప్రవీణ, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ బొజ్జ జగన్నాథం, మిలియన్స్ క్లబ్ చైర్మన్ జామి చంద్రశేఖర్, ఎస్ వి సిటీ కోఆర్డినేటర్ బి. రమేష్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మనసున్న మనుషులుగా నిలిచి గెలిచారు

### - వీరి సేవలు కొనసాగాలి - జిల్లా మేజిస్ట్రేట్
### - సేవలకు సలాం - రెడ్ క్రాస్ చైర్మన్

**శ్రీకాకుళం, జనవరి 29, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం గొంటి వీధిలో గల, పట్టణ పేదల నిర్మూలన వ్యవస్థలో ఇటీవల ఒక అనాధ వృద్ధుడు మరణించగా శ్రీకాకుళం రెడ్ క్రాస్ సభ్యులు అంత్యక్రియలు చేసి గొప్ప మనసున్న, మనుషులు గా నిలిచి, గెలిచారని జిల్లా కలెక్టర్ మరియు మేజిస్ట్రేట్ శ్రీ.కేష్ బి.లాఠ్ కర్, జాయింట్ కలెక్టర్ నవీన్ లు తెలిపారని, రెడ్ క్రాస్ చైర్మన్ సోమవారం ఒక ప్రకట నలో తెలిపారు. అనంతరం మాట్లాడుతూ గత సంవత్సరం మంత్రాల వెంకట రామస్వామి వయస్సు సుమారు 90 సంవత్సరాలు అనారోగ్యంతో బాధపడుతూ నిస్సహాయులుగా రోడ్డున పడ్డ తండ్రి, కొడుకు (సాయిరాం) లను ఆదరించి, అక్కున చేర్చుకొని ఆశ్రయం కల్పించిన సిక్కోలు స్వచ్ఛంద సేవా సమితి సభ్యులు, పొడుగు చరణ్, అవినాష్, అన్ని తానై దగ్గరుండి చూసుకున్న మహమ్మద్ రఫీ, అప్పటి వన్ టౌన్ ఎస్సై మొజ్జాడ. ప్రవల్లిక, హెచ్డిఎఫ్సి మెయిన్ బ్రాంచ్ మేనేజర్, వీరందరికీ సహకరించిన పత్రికా ప్రతినిధి ఉర్లాం శివతేజ ల కోసం ఎంత చెప్పినా తక్కువేనన్నారు. ఈరోజు అకస్మికంగా వెంకట రామస్వామి మరణించిగా తక్షణమే స్పందించిన శివతేజ శ్రీకాకుళం రెడ్ క్రాస్ సమాచారం అందజేయగా, వెనువెంటనే అంత్యక్రియలకు అవసరమైన కార్యక్రమాలతో, పాటు దగ్గరుండి అంత్యక్రియలను జరిపించటం జరిగిందని, శివతేజ ఇచ్చిన సమాచారముతో, శివతేజతో పాటు రెడ్ క్రాస్ సభ్యులు సత్యన్నారాయణ, సాయి సుధాకర్, జి పవన్, సుజాత, జగదీష్ ల సహాయంతో అంత్యక్రియలు నిర్వహించా మని, మన చుట్టుపక్కలలో నిస్సహాయులుగా ఎవరైనా మరణిస్తే పత్రికా ప్రతినిధి, సామాజిక సేవకుడు ఉర్లాం శివతేజకు గాని, లేదా నేరుగా శ్రీకాకుళం రెడ్ క్రాస్ కు సమాచారం అందించవచ్చు అన్నారు. ఈ సందర్భంగా నిన్న జరిగిన కార్యక్రమంలో ఈ సేవకులకి కలెక్టర్ సత్కరించటం హర్షణీయమని, వీరి సేవలు ఇలాగే కొనసాగాలన్నారు. అలాగే పట్టణ పేదల నిర్మూలన వ్యవస్థ నిర్వాహకుడు శ్రీనివాసును, మహమ్మద్ రఫీ, వంగ మహేష్ లను అభినందించారు.



## పోలీసుల పై ఫిర్యాదుల కోసం ప్రత్యేక అథారిటీ

### జిల్లా పోలీసు ఫిర్యాదుల ప్రాధికార సంస్థ చైర్మన్ వరప్రసాదరావు

**శ్రీకాకుళం, జనవరి 29, మేజర్‌న్యూస్:** పోలీసులపై చర్యలకు సంబంధించి ప్రజల ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లా పోలీసు ఫిర్యాదుల ప్రాధికార (అథారిటీ) సంస్థ పనిచేస్తుందని ఆ సంస్థ చైర్మన్, విశ్రాంత జిల్లా జడ్జి ఎ. వర ప్రసాద రావు అన్నారు. తీవ్రమైన దుష్ప్రవర్తన కారణంగా కస్టడీలో మృతి, దాడి, అత్యాచారం వంటి ఘటనలు జరిగిన సందర్భంలో విచారణ నిర్వహించి పోలీసులపై చర్యలకు తమ సంస్థ సిఫార్సు చేస్తుందని చెప్పారు. ఆర్అండ్బి అతిథి గృహంలో సోమవారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో అథారిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. మానవ హక్కులను ఉల్లంఘించే కానిస్టేబుల్ నుంచి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్థాయి వరకు ఉన్న పోలీసు అధికారులపై ఫిర్యాదులను పరిశీలించడానికి జిల్లా స్థాయిలో ఈ అథారిటీ పనిచేస్తుందని, పోలీసు సూపరింటెండెంట్ స్థాయి అంతకంటే ఎక్కువ స్థాయి అధికారులపై ఫిర్యాదులను పరిశీలించడానికి రాష్ట్ర స్థాయిలో విశ్రాంత జస్టిస్ ఉమాదేవి నేతృత్వంలో మరో అథారిటీ పని చేస్తున్నదని అన్నారు. ప్రజలను తమ కార్యాలయాలకు పిలిపించి చట్టవిరుద్ధంగా నిర్బంధించడం, శారీరక హింస, మాటలతో దుర్భాషలాడడం వంటి ఘటనలలో సంబంధిత పోలీసు అధికారుల చర్యల కోసం తమకు పిటిషన్లు అందజేయవచ్చని చెప్పారు. తమ అథారిటీకి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అరకు, అనకాపల్లి జిల్లాల



పరిధి ఉందని, ఫిర్యాదులు నేరుగా గాని ఆన్లైన్ ద్వారా గాని లేదా 9494841172 నెంబర్ ని సంప్రదించడం ద్వారా గాని అందజేయవచ్చున్నారు. 2021 జూలైలో ఏర్పడిన ఈ అథారిటీకి ఇప్పటి వరకు 54 ఫిర్యాదులు వచ్చాయని వివరించారు. నేరం జరిగిందని భావించిన సంవత్సరంలోపు, పోలీసు ఉన్నతాధికారులను సంప్రదించినా కూడా ఎలాంటి చర్యలు తీసుకొని ఫిర్యాదులను తాము స్వీకరిస్తామని అన్నారు. సమావేశంలో చైర్మన్ తో పాటు సభ్యులు విశ్రాంత అదనపు జాయింట్ కలెక్టర్ పి.రజనీకాంతరావు, రెడ్ క్రాస్ రాష్ట్ర వైస్ చైర్మన్ పి.జగన్మోహన్రావు, విశ్రాంత అధికారి కె.రంగరాజు ఉన్నారు.

## సత్వరం పరిష్కారం చూపాలి

### జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం. నవీన్

**శ్రీకాకుళం, జనవరి 29, మేజర్‌న్యూస్:** ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక స్పందనలో వచ్చిన అర్జీలను అలసత్వం లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో అర్జీదారుడు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కారానికి సత్వర చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ అధికారులను ఆదేశించారు, అర్జీదారుల సమస్యలను సావదానంగా వింటూ, వివిధ సమస్యల పై వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేసి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి సోమవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న స్పందన వినతుల స్వీకరణ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి ఉప కలెక్టర్ జయదేవి, రెవెన్యూ డివిజనల్ అధికారి గణపతి రావు డి.ఆర్.డి. ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ విద్యాసాగర్ అర్జీలు స్వీకరించారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లా డుతూ జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీల ను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు - పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 318 అర్జీలు వచ్చాయి. జాయింట్ కలెక్టర్ వివిధ శాఖలలో అర్జీలపై ఆరా తీశారు.




అందరు విభాగాధిపతులు ప్రజల నుంచి వచ్చే అర్జీలు పట్ల అత్యంత శ్రద్ధ వహించి పరిష్కారం చూపాలన్నారు. అలాగే సమస్యలను గడువు లోపు పరిష్కరించాలన్నారు. అర్జి పరిష్కారానికి కారణమైన అంశంపై దృష్టి సారించాలన్నారు. ఈ స్పందన కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఓ వెంకట్ రామన్, జిల్లా పంచాయతీ అధికారి రవికుమార్, మెప్మా పి డి కిరణ్, డి.ఎస్.ఓ వెంకటరమణ, డిఈఓ వెంకటేశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి.మీనాక్షి వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## హుకుంపేటలో పల్లె పల్లెకు తెలుగుదేశం

**పలాస, జనవరి 29, మేజర్‌న్యూస్:** వజ్రపుకొత్తూరు మండలం పల్లివూరు పంచాయతీ హుకుంపేట గ్రామంలో పల్లె పల్లెకు తెలుగుదేశం పార్టీ మండల పార్టీ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించి,అధిష్టానం ఇచ్చిన మెమొరాండం కోసం చర్చించడం జరిగింది.కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గొరకల వసంత స్వామి గారు,మండల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ గారు, క్లస్టర్ ఇంఛార్జి పుచ్చ ఈశ్వరరావు గారు,ఎంపీటీసీ సభ్యులు చిట్టిబాబు గారు,బీసీ సెల్ గోవింద్ పాపారావు గారు,అట్టాడా రఘు గారు,ఆకుల పాపారావు గారు, యూనిట్ ఇంఛార్జి మురిపింటి.పాపారావు గారు గర్ధం.దానేష్ గారు, సురాడ పెంటయ్య గారు, చింత యోగేశ్వరరావు గారు,యూనిట్ ఇంఛార్జి కొత్తూరు అప్పారావు గారు,వంక రామారావు గారు,మదనాల జోగారావు గారు,వాసు గారు,పల్లివూరు పార్టీ పెద్దలు జనసేన నుండి నాయకులు పాల్గొన్నారు.



17 సూర్య

శ్రీకాకుళం

## పల్లెలు దేశానికి పట్టుగొమ్మలు



**శ్రీకాకుళం, జనవరి 29, మేజర్ న్యూస్:** గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యం, పంచాయతీరాజ్ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యం అయిపోయిందనీ. జనవరి 30 న గాంధీజీ వర్ధంతిని పురస్కరించుకుని ,గ్రామ సర్పంచులు శాంతి యుత నిరసన సదస్సు నిర్వహిస్తున్నామని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాల సర్పంచుల సంఘం అధ్యక్షులు గొండు శంకర్ తెలిపారు. శ్రీకాకుళం పట్టణంలోని గాంధీజీ పార్కులో ఉమ్మడి జిల్లాకు చెందిన సర్పంచులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నామని అలాగే సర్పంచ్ ల వ్యవస్థ ఈ ప్రభుత్వంలో పూర్తిగా మనుగడ లేకుండా పోయిందని అందువల్ల గాంధీజీ వర్ధంతి నాడు, రాజ్యాంగ సవరణ ద్వారా 29 అధికారాలు విధులు, 16 డిమాండ్లు నెరవేర్చాలని జిల్లా కేంద్రాల్లో, నిరాహార దీక్షలు చేపడుతున్నామని, సర్పంచులు గోడు వినిపిం చేందుకు ఈ సదస్సు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉదయం తొమ్మిది గంటలకి ఈ శాంతియుత సదస్సు ప్రారంభమవుతుందనీ, ఉమ్మడి జిల్లాకు చెందిన స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులు హాజరవుతున్నారని వారి సమస్యలు ఈ సదస్సులో చర్చించడం జరుగుతుందనీ, కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడం జరుగుతుందని తెలిపారు.

## తల్లిదండ్రులనే వెళ్ళగొట్టిన సుపుత్రులు



**శ్రీకాకుళం, జనవరి 29, మేజర్‌న్యూస్:** కన్న కొడుకులే తల్లిదండ్రులను వెల్లగొట్టే దయనీయ పరిస్థితుల నడుమ బాధిత వృద్ధ తల్లిదండ్రులకు కళింగ సామాజికవర్గ పెద్దలు అండగా నిలిచి కొడుకులపై గ్రీవెన్సులో సోమవారం ఫిర్యాదు చేయించారు. వివరాల్లోకి వెలితే పెద్ద హరిశ్చంద్ర పురానికి చెందిన డోకి హరనాధరావు, లక్ష్మీకాంతమ్మ దంపతులు ఆ గ్రామంలో సుమారుగా 12 ఎకరాలు సాగు భూమిని, అలాగే 4 ఇండ్లును సంపాదించడంతో పాటు వారి ముగ్గురు కొడుకులను ఉన్నత చదువులు చదివించి సమాజంలో ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దారు. పిల్లలు ఉన్నతులు అయ్యాక తల్లిదండ్రులను మరిచిపోయారు.కాదు విడిచిపెట్టారు. ఇదే విషయాన్ని బాదిత తల్లిదండ్రులు మీడియా ముందు సోమవారం వివరించారు. తమ కొడుకులు తమను సరిగా చూచుకోవడం లేదని, వారు చూడనక్కర్లేదని, తన ఇంటిలో తాను ఉంటానంటే అడ్డుకుంటున్నారని, ఇళ్లుకు తాళాలు వేస్తున్నారని వాపోయారు. డోకి ఏడుకొండలు అనే కుమారుడు దారుణంగా వ్యవహరిస్తున్నా రని వృద్ధ దంపతులు వాపోయారు. వృద్ధ దంపతులు కుమార్తె కామేశ్వరి మీడియాతో మాట్లాడుతూ తల్లిదండ్రుల సంరక్షణార్థం వృద్ధుల సంరక్షణ చట్టంలో భాగంగా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశామని, ముగ్గురు కొడుకులు ఒక్కొక్కరు చొప్పున నెలకు 5000 ఇవ్వాలని, ఒక ఇంటిలో ఉండాలంటూ ఆదేశాలు కూడా జిల్లా కలెక్టర్ జారీ చేశారని, అయినా తన సోదరులు కలెక్టర్ ఆదేశాలను బేఖాతరు చేస్తున్నారని, ఈ విషయాన్ని పోలీసులకు చెప్పినా ఫలితం లేకపోయిందని, ఎమ్మార్వో నుంచి తమకు లేఖ రావాలని పోలీసులు చెబుతున్నారని, ఈ విషయాన్ని ఎమ్మార్వోకు చెబితే తామెందుకు లేఖ రాస్తానంటూ చెబుతున్నట్లు ఆమె ఆరోపించారు. ఇలాంటి పరిస్థితుల్లో జిల్లాకలె క్టర్‌కు సమస్యలను తెలిపేందుకు గ్రీవెన్సుకు వచ్చినట్లు చెప్పారు. సామాజికవర్గ పెద్దలు, కళింగ వైశ్య కార్పోరేషన్ డైరక్టర్ సకలభక్తుల ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇలాంటి కొడుకులు ఎవ్వరికి ఉండకూదని, వృద్ధ దంపతులకు తాము అండగా ఉంటామని, వారికి జరిగిన అన్యాయానికి నిరసన కార్యక్రమంకూడా చేపడతామని హెచ్చరించారు.

## మైనర్ బాల బాలికలను జైల్లో నిర్బంధించరాదు



**శ్రీకాకుళం/నరసన్నపేట, జనవరి 29, మేజర్‌న్యూస్:** మైనర్ బాలబాలికలను జైలులో నిర్బంధించరాదు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ఆర్ సన్యాసినాయుడు గౌరవా ఆంధ్రప్రదేశ్ రాష్ట న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశం మేరకు శ్రీకాకుళం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మరియు అధ్యక్షులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జునైద్ అహ్మద్ మౌలానా ఆదేశముల పైనేడు కార్యదర్శి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మరియు సీనియర్ సివిల్ జడ్జి ఆర్ సన్యాసినాయుడు దేశవ్యాప్తంగా కారాగారములలో చట్టంతో విభేదించే బాలబాలికల గుర్తింపు మరియు న్యాయ సహాయము కార్యక్రమము 2024 లో భాగంగా పాతపట్నం మరియు నరసన్నపేట సబ్ జైలులను తనిఖీ చేశారు ఈ కార్యక్రమంలో పాతపట్నం మరియు నరసన్నపేట సబ్ జైలులలో ముద్దాయిలు ఎవరైనా 18 సంవత్సరాలు లోపల వయస్సు ఉన్న బాలబాలికలు ఉన్నారేమోనని ఆరా తీశారు జైలు ముద్దాయిల వయసు అడిగి తెలుసుకున్నారు ఫిబ్రవరి నెల 14వ తారీకు వరకు కొనసాగే ఈ కార్యక్రమంలో జైలు విసిటింగ్ న్యాయవాదులు మరియు పారా లీగల్ వాలంటీర్లు జైలుని సందర్శించి ఎవరైనా 18 సంవత్సరాల లోపు ఉన్న వ్యక్తులు జైల్లో గనక నిర్బంధించబడితే తక్షణమే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ శ్రీకాకుళమునకు ఫిర్యాదు చేయాలని తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ చట్టంతో విభేదించే బాలబాలికలు వారికే నిర్దేశించిన ప్రత్యేక హోమ్ లో ఉండాలని వారిని పెద్దల ను నిర్బంధించే కారాగారముల లో నిర్బంధించి రాదని తెలిపారు ఈ కార్యక్రమంలో నరసన్నపేట జైలు సూపరింటెండెంట్ వినయ్ కుమార్ నరసన్నపేట జైలు విసిటింగ్ న్యాయవాదులు మధుసూదనరావు జీవి రమణ కామేశ్వరరావు రమేష్ కుమార్ నరసింహ రోనంకి కి కృష్ణ నాయుడు మరియు పాతపట్నం జైలు విసిటింగ్ న్యాయవాదులు బి.సత్యనారాయణ రామ్మోహనరావు పారా లీగల్ వాలంటీర్లు జైలు సిబ్బంది ముద్దాయిలు పాల్గొన్నారు.

# భీమిలి సభతో వైసీపీ క్యాడర్‌లో ఉత్సాహం

**బాడంగి, జనవరి 29, మేజర్‌న్యూస్:** విశాఖపట్నం జిల్లా భీమిలిలోఈనెల 27వ తేదీన వైకాపా పార్టీ నిర్వహించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల శంఖారావంలో భాగంగా పూరించిన"సిద్ధం" బహిరంగ సభ 100% విజయవంతం అయిందని ఎంపీపీ ప్రతినిధి తెంటు మధుసూదనరావు మరియు బాడంగి మండలం వైకాపా పార్టీఅధ్యక్షులు బొమ్మి నాయన వెంకట్ నాయుడు లు అన్నారు సోమవారం బాడంగి మండల కేంద్రము లో ఇరువురూ వైకాపా నాయకులు వేరువేరుగా సూర్య ప్రతినిధితో మాట్లాడుతూ బాడంగి మండలం నుండి సుమారుగా 850మంది వైకాపా పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు కారులు బస్సుల లో తరలి వెళ్లాము అని ఈ సభ విజయవంతం కావడంతో మండలం లోని వైసీపీ క్యాడర్ అందరిలోనూ నూతన ఉత్సాహము వచ్చిందని ఈ సభ వచ్చే ఎన్నికల్లో వైసిపి వాళ్లంతాసైనికుల్లా పనిచేయడానికి ఒక టానిక్ లా పనిచేస్తుందని వారన్నారు గతంలో ఏ ప్రభుత్వం కూడా ఇన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిం చలేదని దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సంక్షేమ పథకాలను నేరుగా



ప్రజలు ఇంటి వద్దకే అందించి నెంబర్ వన్ స్థానంలో నిలిచిందని రాబోయే ఎన్నికల్లో వైకాపా పార్టీ 175 అసెంబ్లీ స్థానాలు గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేస్తామని వారన్నారు బొబ్బిలిలో వైకాపా పార్టీ గెలుపు ఖాయమని వారు జోస్యం చెప్పారు.

# జలజీవన్ మిషన్ కార్యక్రమం అమలు కోసం అవగాహన

**బొబ్బిలి, జనవరి 29, మేజర్‌న్యూస్:** పంచాయతీరాజ్ మరియు రూరల్ డెవలప్మెంట్ విభాగం (ఆర్డబ్ల్యూఎస్ -2) మరియు కమ్యూనిటీ కాంట్రాక్ట్ సిస్టం ద్వారా,గ్రామ సంఘాలచే ఏర్పాటు చేయబడిన గ్రామ జల సంఘం కమిటీలతో సోమవారం జరిగింది . రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాలలో జలజీవన్ మిషన్ కార్యక్రమం కింద అప్పగించబడిన జలజీవన్ మిషన్ పనులలో మిగిలి ఉన్న పనులలో కొంత భాగాన్ని అప్పగించడం అంటే,పార్ట్ ఏ కింద అంతర్గత పంపిణీ మరియు ఫంక్షనల్ హౌస్ ఓల్డ్ ట్యాప్ కనెక్షన్ల అమలు కోసం ఆదేశాలు జారీ చేయబడ్డాయి.వాటిని,అమలు చేసే విధానాల గురించి,గ్రామ జలసంఘ సభ్యులకు,ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు మరియు పంచాయతీ కార్యదర్శులకు అవగాహన కార్యక్రమాన్ని ఆర్డబ్ల్యూఎస్ అధికారులు బొబ్బిలి ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించారు.గ్రామ జల సంఘంలో మొత్తం 11 మంది సభ్యులు ఉంటారు.గ్రామం నుంచి 9 మంది,ఒక ఇంజనీరింగ్ అసిస్టెంట్ మరియు పంచాయతీ కార్యదర్శి కలిపి 11 మంది సభ్యులు ఉంటారు. గ్రామ జల సంఘం కమిటీ కమ్యూనిటీ కాంట్రాక్ట్ విధానంలో భాగంగా సంబంధిత గ్రామాలలో జలజీవన్ మిషన్ ప్రోగ్రాం పనుల ప్రణాళిక,అమలు, ఆచరణ మరియు కార్యకలాపాల నిర్వహణ కోసం ఏజెన్సీగా ఉంటుంది.గ్రామ జల సంఘం ఆధ్వర్యంలో జలజీవన్ మిషన్ పనులు టెండర్ ప్రక్రియ ద్వారా చేపట్టి,ప్రతి ఇంటికి మంచినీరు అందించే కార్యక్రమాన్ని రూరల్ వాటర్ సప్లై అధికారులు చేపట్టడానికి సభ్యులందరికీ తగిన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పి



రవికుమార్,ఈవో పిఆర్డి అల్లు భాస్కరరావు,ఆర్డబ్ల్యూఎస్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాస్ రెడ్డి,జూనియర్ ఇంజనీర్ శ్రావణ్,మహిళా సమైక్య ఏపీవో శ్రీనివాసరావు,బాడంగి మండలం ఆర్డబ్ల్యూఎస్ ఏఈ ప్రవీణ్ కుమార్ తదితరులు జలజీవన్ మిషన్ యొక్క విధివిధానాల గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, మహిళా సమైక్య సభ్యులు, గ్రామ జల సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# సిపి ఆక్వాలో తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాల్సిందే

**- 2 లోగా తీసుకోకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తా**

**- కార్మికుల నిరసన కార్యక్రమంలో లోకం మాధవి వెల్లడి**

**పూసపాటిరేగ, జనవరి 29, మేజర్‌న్యూస్:** తొలగించిన కార్మికులను ఫిబ్రవరి 2వ తేదీలోగా విధుల్లోకి తీసుకోకుంటే చర్యలు తప్పవని జనసేన నెల్లి మాట్లాడి నియోజకవర్గ ఇన్చార్జ్ లోకం మాధవి సిపి ఆక్వా పరిశ్రమ యాజమాన్యాన్ని హెచ్చరించారు. మండలంలోని దళితుల చోడవరం సమీపంలో ఉన్న సిపి (చరోన్ పాక్ పాండ్ ) రొయ్యల పరిశ్రమ లో తొలగించిన ఒప్పంద కార్మికులకు సంఘీభావంగా పరిశ్రమ గేటు వద్ద వందలాది మంది కార్మికులు, గ్రామస్తులతో కలిసి జనసేన నెల్లిమర్ల నియోజకవర్గ ఇంచార్జ్ లోకం మాధవి నిరసన కార్యక్రమంలో పాల్గొన్నారు. గత నాలుగు నెలలుగా 48 ఒప్పంద కార్మికులను తొలగించడం అన్యాయమని పరిశ్రమ యాజమాన్య తీరుపై లోకం మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఓ పక్క ప్రభుత్వం 75 శాతం స్థానికులకే ఉపాధి అని పేరు చెప్పి మరోవైపు అదే స్థానిక కార్మికులను తొలగించడం ఎంతవరకు సమంజసం అన్నారు. స్థానికంగా ఉన్న పరిశ్రమల్లో కొలుషిత నీరు గాలి, అక్రమ కట్టడాలు వంటి వాటిని పరిసర ప్రాంతాలకు చెందిన వారు భరిస్తూ ఉంటే పరిశ్రమ యాజమాన్యాలు మాత్రం స్థానికులకు తీవ్ర అన్యాయం చేస్తున్నారంటూ మండిపడ్డారు. పక్కనున్న పైడి భీమవరం కు చెందిన పరిశ్రమ కూడా గోస్తిని నదిని ఆక్రమించే అక్రమ కట్టడాలు కట్టిన ఆ పరిశ్రమ యాజమాన్యానికి చెప్పినప్పటికీ చీమకుట్టినట్లైనా లేదని చివరికి హైకోర్టులో కేసు వేస్తేనే అక్రమ కట్టడాలకు చెక్కు పెట్టవలసిన వచ్చిందని గుర్తు చేశారు. ఇన్ని ఇబ్బందులు పెడుతున్న పరిశ్రమలు తేరా స్థానికంగా ఉన్న ప్రజలకు సి ఎస్ ఆర్ నిధుల కింద ఏమైనా కార్యక్రమాలు చేస్తున్నారంటే అవి కూడా తూతూ మంత్రంగానే ఉన్నాయంటూ పరిశ్రమల తీరును తప్పు పట్టారు. పరిశ్రమలో మండలంలోని



పలు ఆర్వో ప్లాంట్లను నిర్మించినప్పటికీ వాటిని మెంటైనెన్స్ చేసేందుకు నిధులు లేకపోవడం వలన మూతపడ్డాయి అంటూ పరిశ్రమల తీరును ఎండగట్టారు. పరిశ్రమలో స్థానికంగా ఉన్న వారికి ఉపాధి కల్పించి ఆదుకోవాలి తప్ప వారిని అకారణంగా పరిశ్రమ నుంచి తొలగించిన వారిని వీధిలోకి చేర్చుకోకుంటే తీవ్ర మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్మికపక్ష నాయకుడైన నల్ల అప్పలరాజు మాట్లాడుతూ యాజమాన్యం తొలగించిన కార్మికులను తక్షణం విధుల్లోకి తీసుకోవాలని లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామంటూ పరిశ్రమ యాజమాన్యం ను హెచ్చరించారు. పరిశ్రమ అద్దాలు పగలగొట్టారంటూ తమ కార్మికులపై కేసు పెట్టినందుకు ప్రతీకగా వ్యర్థ జలాలతో పాటు గాలి కాలుష్యంపై కేసును నమోదు చేయాలంటూ స్థానిక కార్మికులతో కలిసి అప్పలరాజు పరిశ్రమ బందోబస్తుకు వచ్చిన ఇన్చార్జి ఎస్ఐ కృష్ణమూర్తికి రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఇదే నిరసన కార్యక్రమంలో పాల్గొన్న కని మెట్ట ఉపసర్పంచ్ కూనిశెట్టి గోవిందరావు తొలగించిన కార్మికులను విధుల్లోకి తీసుకోవాలని, వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటానంటూ కార్మికులకు తన సంఘీభావాన్ని తెలిపారు. అనంతరం పరిశ్రమ వద్ద కార్మికులు వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జోగేంద్రనాథ్ మండల్ జయంతి ఉత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంబంగి



**బొబ్బిలి, జనవరి 29, మేజర్‌న్యూస్:** బొబ్బిలి పురపాలక సంఘం 3వవార్డు అంబేద్కర్ పోరాట సమితి అధ్యక్షుడు సోరు సాంబయ్య ఆధ్వర్యంలో మహాప్రాణ్ జోగేంద్రనాథ్ మండల్ 113వ జయంతి ఉత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ పోరాట సమితి ఆహ్వానం మేరకు బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు జయంతి ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి,ఎస్టీ,మరియు వెనుకబడిన వర్గాల ఉద్ధరణ కోసం అవిరాళ కృషి చేసిన మహోన్నత వ్యక్తి మహాప్రాణ్ జోగేంద్రనాథ్ మండల్ అని పేర్కొన్నారు.స్వాతంత్ర్య ఉద్యమ కాలంలో బహుజనులు గొప్ప నాయకుడు అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ పోరాటి సమితి నాయకులు సోరు సాంబయ్య, న్యాయ వాదులు మజ్జి జగన్నాథ రావు, విల్సన్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ భీమ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ మురళి



**బొబ్బిలి, జనవరి 29, మేజర్‌న్యూస్:** 10వ వార్డ్ గొల్లపల్లి లో వైఎస్ఆర్ భీమ సొమ్మును లబ్ధి దారులకు సోమవారం మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళి కృష్ణ పంపిణీ చేసారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ 18 నుంచి 70 సంవత్సరాల మధ్య వయసువారు ప్రమాదంలో మరణించినా, అంగవైకల్యం సంభవించినా వారికి రూ.5 లక్షలు వస్తాయని బీమా సొమ్ము వారి బ్యాంకు ఖాతాలో పడుతుందిని క్లెయిమ్ చేసిన 15 రోజుల్లోగా సహజ మరణం అయితే రూ.1 లక్ష , ప్రమాదవశాత్తు అయితే రూ.5 లక్షలు వస్తాయిని తెలియజేశారు. తక్షణమే బాధిత కుటుంబానికి సాయం కింద రూ.10వేల ఆర్థిక సాయం చేస్తారు. బీమా ప్రీమి యం ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందిని వైఎస్సార్ బీమా పథకంలో చేరినవారికి ప్రభుత్వం ఒక గుర్తింపుకార్డును కూడా అందజేస్తారుని చెప్పటం జరిగింది. అలానే భీమ లబ్ధి పొందిన వారిలో బొంగు పద్మ,బొత్స సింహాచలం, పిట్టల ఇంది రా, బండి నాగమణి, కొరాపు లక్ష్మి తదితరులు ఉన్నారు.వీరి అందరికీ కూడా సహజమరణం కింద ఒక్కొక్కరికి రూ.1 లక్ష రూపాయలు సొమ్మును మున్సిపల్ చైర్మెన్ చేతులు మీదగా అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో 10వ వార్డ్ కౌన్సిలర్ కాకల గోవిందమ్మ, వైసిపి 10వ వార్డ్ ఇన్చార్జి తుట్ట తిరుపతి సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# 30న స్థానిక సంస్థల అధికారాల పై నిరసన దీక్ష

**పూసపాటిరేగ, జనవరి 29, మేజర్ న్యూస్:** పంచాయతీరాజ్ ఛాంబర్ సంస్థల సంఘ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, ముత్యా లరావు, వానపల్లి లక్ష్మి పిలుపుమేరకు గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్య సాధనే లక్ష్యంగా ఎంపిటీ సీలు ఎంపీపీ జిల్లా పరిషత్తుల ప్రాదేశిక సభ్యులు అధికారాలు లేకపోవడంతో పాటు స్థానిక సంస్థలకు రావలసిన నిధులు కూడా తమ స్వప్రయో జనాల కోసం వినియోగించుకుంటున్నందున స్థానిక సంస్థలు అయ్యాయన్నారు. 73, 74 వ రాజ్యాంగ సవరణ ప్రకారం రాజ్యాంగం కల్పించిన నిధులు, విధులను స్థానిక సంస్థలకు బదిలాయించాలను కోరుతూ మచిలీపట్నం కలెక్టరేట్ సమీపంలో ఉన్న ధర్నా చౌక్ వద్ద ఉన్న గాంధీజీ విగ్రహం వద్ద నిరసన దీక్షను నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమానికి స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు అంతా హాజరు కావాలని సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు రౌతు స్వామి నాయుడు ఓ ప్రకటనలో తెలిపారు.

## విజయనగరం

# ఆడుదాం ఆంధ్ర - ఇది అందరి ఆట

**ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేసిన ఎమ్మెల్యే శంబంగి**



**బొబ్బిలి, జనవరి 29, మేజర్‌న్యూస్:** బొబ్బిలి నియోజకవర్గంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఆడుదాం ఆంధ్ర క్రీడ పోటీలు తుది దశకు చేరుకున్నాయి.ఈ మేరకు కబడ్డీ, కోకో, వాలీబాల్, బ్యాడ్మింటన్, వంటి క్రీడా పోటీల్లో బొబ్బిలి నియోజకవర్గస్థాయిలో గెలుపొంది ప్రథమ ద్వితీయ తృతీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. అనంతరం క్రీడాకారులకు సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో బొబ్బిలి ఎమ్మెల్యే శ్రీ శంబంగి వెంకట చిన అప్పలనాయుడు చేతులు మీదుగా క్రీడాకారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ స్థాయి క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులంతా జిల్లా స్థాయిలోను అలాగే రాష్ట్ర స్థాయిలోనూ జరగబోయే క్రీడ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభను కనబరిచి గెలిచి బొబ్బిలి నియోజకవర్గానికి కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి శంబంగి వేణుగోపాలనాయుడు,జడ్పిటిసి సంకిలి శాంతకుమారి, మున్సిపల్ చైర్మన్ సావు వెంకట మురళీ కృష్ణారావు,ఎంపీడీవో రవికుమార్, వివిధ గ్రామ సర్పంచులు,తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయం భవనానికి తక్షణమే మరమ్మతులు చేపట్టాలి

**జనసేన చేపట్టిన నిరాహారదీక్ష కు బేబీ నాయనా మద్దతు**



**బొబ్బిలి, జనవరి 29, మేజర్‌న్యూస్:** స్థానిక బొబ్బిలి మున్సిపాలిటీ పరిధిలో గల గ్రంథాలయం శిధిలావస్థలో ఉందని విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ఆ యొక్క గ్రంథాలయానికి తక్షణమే మరమ్మత్తులు చేపట్టాలని బేబీ నాయనా తెలిపారు.ఈ మేరకు జనసేన పార్టీ ఆధ్వర్యంలో బొబ్బిలి పట్టణంలో గల అన్న ఎన్టీఆర్ విగ్రహం సమీపంలో సోమవారం నిరాహార దీక్ష చేపట్టిన జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి బాబు పాలూరు చేస్తున్న రిలే నిరాహారదీక్షకు బొబ్బిలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ బేబినాయన తన అనుచర వర్గంతో దీక్షా కార్యక్రమంలో పాల్గొని వారికి మద్దతు తెలపడం జరిగింది.

## పార్వతీపురం

# అక్క చెల్లెమ్మల ఆర్థిక స్వాలంబనే లక్ష్యం

**ఎమ్మెల్యే అలజంగి జోగారావు**



**పార్వతీపురం, జనవరి 29, మేజర్‌న్యూస్:** అక్క చెల్లెమ్మల ఆర్థిక స్వలంబనే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందుకు పోతున్నారని రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి ఆశాజనకంగా లేకపోయినప్పటికీ అప్పటి ఎన్నికల మాట ఇచ్చిన మాట ప్రకారం ఎన్ని అవాంతరాలు ఎదురొచ్చినా లెక్కచేయకుండా ఇచ్చిన హామీలు నెరవేర్చడమే ధ్యేయంగా సీఎం జగన్ ముందుకు పోతున్నారని పార్వతీపురం నియోజకవర్గ ఎమ్మెల్యే అలజంగి జోగారావు కితాబిచ్చారు. సోమవారం సాయంత్రం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదాన ఆవరణలో పార్వతీపురం పట్టణ డ్వాక్రా మహిళా సంఘాలతో నాలుగో విడత రుణమాఫీ మంజూరు సంబరాలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం జగన్ మోహన్ రెడ్డి మహిళ పక్షపాతి అని వారి సంక్షేమానికి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను అమల్లోకి తీసుకువచ్చారని గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం డ్వాక్రా అక్కచెల్లెళ్లకు నాలుగు విడుదలగా రుణమాఫీ కార్యక్రమాన్ని పూర్తి చేశారని పార్వతిపురం పట్టణంలోని 833 డ్వాక్రా గ్రూపుల్లో ఉన్నటువంటి 8354 మహిళలకు రుణమాఫీ రూపంలో నాలుగు విడతల్లో మొత్తంగా 23.92 కోట్ల రూపాయలను మంజూరు చేశారని నాలుగో విడతలో 5.98 కోట్లను వారి వారి ఖాతాలలో జమ చేస్తున్నారని మహిళల అర్థధానాలు మధ్య స్పష్టం చేశారు.ప్రస్తుత సంక్షేమ పథకాలతో పాటు మహిళల ఆర్థిక సాధికారత మరిన్ని సంవత్సరాలు కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో కూడా సీఎం జగన్మోహన్ రెడ్డికి ఆశీర్వదించాలని పిలుపునివ్వడంతో సభ ప్రాంగణం ఒక్కసారిగా మహిళల కేరింతలతో దద్దరిల్లింది. తమ మద్దతు జగన్మోహన్ రెడ్డికేనని పెద్ద ఎత్తున నినాదాలు వినిపించడంతో ఎమ్మెల్యే ముఖంలో ఆనందం వెల్లివిరిసింది. ఈ కార్యక్రమంలో మెప్మా అధికారులు తోపాటు మున్సిపల్ చైర్పర్సన్ బి గౌరీ వైస్ చైర్మన్ కొండపల్లి రుక్మిణి వైఎస్ఆర్సిపి పట్టణ పార్టీ అధ్యక్షులు కొండపల్లి బాబు డ్వాక్రా సంఘాల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా నిర్లక్ష్యం నియోజకవర్గ ప్రజలకు శాపం

**- జంఝావతి నీటిని వినియోగించుకోలేని పరిస్థితి**

**- త్రాగు సాగునీరు అధికారంలోకి రాగానే అందిస్తాం: విజయ్ చంద్ర**

**పార్వతీపురం, జనవరి 29, మేజర్‌న్యూస్:** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన నుండి అడ్డగోలుగా ప్రకృతి వనరులను దోచుకొని అక్రమార్చనకు పూనుకుంది తప్ప రాష్ట్ర ప్రజలకు మేలు చేసింది ఏమీ లేదని పార్వతిపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బోనాల విజయ్ చంద్ర ఆక్షేపించారు. సోమవారం పార్వతీపురం మండల పరిధిలోని పలు గ్రామాలకు సాగునీటిని అందించే జంజావతి జలాశయం ప్రాజెక్టును సందర్శించారు. ప్రాజెక్టు నిర్మాణ దశలో తదనంతరం పనిచేసి పదవీ విరమణ పొందిన ఇంజనీరింగ్ అధికారులతో కలిసి వెళ్లి ప్రస్తుత స్థితిగతులను స్వయాన అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలు ఆసక్తికర అంశా లు సీఎం జగన్మోహన్ రెడ్డి పాలనలో ప్రాజెక్టుల నిర్లక్ష్యానికి గురికావడానికి గుర్తించారు. జంజావతి రబ్బరు డ్యాం ఎత్తిపోతల పథకం పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే దాదాపు వేల ఎకరాల వ్యవసాయ భూములకు పార్వతిపురం మండల పరిధిలో సాగునీరు పుష్కలంగా అందలేదని పాలకుల నిర్లక్ష్యం వల్ల కనీసం గుడి ఎడమ కాలువల బాబు కూడా నోచుకోక రైతులకు సకాలంలో సాగునీరు అందక నానా కష్టాలు పడ్డారని గుర్తించారు. ఎత్తిపోతల పథకం అమల్లోకి వస్తే పార్వతీపురం పట్టణ ప్రజలకు త్రాగునీరు కూడా అందుబాటులోకి వస్తుందని ఆలోచనతో అప్పటి ప్రభుత్వాలు స్థిరీకరణ ఆయకట్టుతో పాటు త్రాగునీటి ఎద్దడిని నివారిం చేందుకు ప్రణాళి కలు రచిం చి ము ందుకు



పోతే రైతు ల పక్ష పాతిగా ప్రగ ల్బాలు చెప్పు కుం టున్న సీఎం జగ న్మోహన్ రెడ్డి ఐదేళ్ల కాలంలో కనీస స్థా యిలో కూడా ప్రాజె క్టు నిర్వహ ణకు నిధులు కేటాయించగా మూలకు చేరే పరిస్థితి దాపురిం చిందని అన్నారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మరల సీఎంగా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టిన వెంటనే జంఝావతి ప్రాజెక్టు పురోగతికి తగు చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా విజయచంద్ర హామీ ఇచ్చారు. అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సీఎం జగన్ పాలనలో అన్ని వర్గాలకు దిగదుడుపే మిగిలిందని కేవలం కొంతమంది ఆ పార్టీ నాయకులకు ప్రభుత్వ ఫలాలు బేసిగ్గా అందాయని సమపాలన కరువైపోయిందని విచారం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బార్నాల సీతారాం గొట్టాపు వెంకట్ నాయుడు పోలా సత్యనారాయణ మండల పార్టీ నాయకులు బోను చంద్రమౌళి రిటైర్డ్ జంగావతి ఇంజనీర్ ద్వారపురెడ్డి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# స్పందన వినతులు సత్వర పరిష్కారం కావాలి

**జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**

**పార్వతీపురం, జనవరి 29, మేజర్‌న్యూస్:** జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో భాగంగా స్పందనకి ఎన్నోవేయ ప్రయాసలకు వచ్చి తమ వెనతులను అర్జీదారులు సమర్పిస్తుంటారని వెంటనే పరిష్కరించి సంతృప్తికర వాతావరణాన్ని నెలకొనే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. సోమవారం నాటి జగనన్నకు చెబుదాం కార్యక్రమానికి దాదాపు 196 వెనకలు రాగా ఆయా శాఖల వారి పరిష్కారానికి వెన్ను వెంట చర్యలకు కలెక్టర్ ఆదేశించారు. ఎక్కువగా సర్వే చేపట్టిన భూములపై పాసుపుస్తకాలు వెంటనే అందించాలని అలాగే సర్వేలో లోటుపాట్లు తల ఎత్తి పాస్ పుస్తకాల్లో నమోదయి ఉన్నందున రీ సర్వే జరిపించాలంటూ వెనకలు అందాయి పార్వతీపురం పట్టణం 16వ వార్డు కొత్త బెలగానికి చెందిన దాదాపు 100 మంది చాకలివృత్తిదారులు తమ సొంత నిధులతో మాణిక్యం సాగరాన్ని పునరుద్ధరించుకొని రజక వృత్తిని ఆధారపడి బతుకుతున్నామని ఆ చెరువులోకి వాడికి నీరు వదులుతామని కొంతమంది పెద్దలు బెదిరిస్తున్నారని అలా అయితే మా కుటుంబాలు రోడ్డున పడతాయని అలా కాకుండా అధికారులు చర్యలు చేపట్టాలని విన్నతించారు. వ్యక్తిగత సామాజిక సమస్యలపై పలు వినతులు రాగా ఆయా శాఖలకు చెల్లెలి నిమిత్తం సిఫార్సు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో



ఐటిడిఎ ప్రాజక్టు అధికారి సి విష్ణు చరణ్, డిఆర్ఓ జె వెంకట్రావు, ఆర్డీఓకె హేమలత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కలెక్టర్‌ను ఆహ్వానించిన కిట్టు



**పార్వతీపురం, జనవరి 29, మేజర్‌న్యూస్:** జిల్లాలో ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం జిల్లా స్థాయి పోటీలకు జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ను "కిట్టు" (మస్కట్) ఆహ్వానిం చింది. ఈ మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కు కలెక్టర్ కార్యాలయంలో ఆహ్వాన పత్రికను జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి ఎస్ వెంకటేశ్వర రావుతో కలసి అందించింది. జిల్లా స్థాయిలో జనవరి 31 నుండి ఫిబ్రవరి 5వ తేది వరకు ఆడుదాం ఆంధ్రా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి తెలిపారు. జిల్లా అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కిట్టును ప్రోత్సహించాలని ఆయన కోరారు. పార్వతీపురం ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి సి. విష్ణు చరణ్, జిల్లా రెవిన్యూ అధికారి జె. వెంకట రావు, పార్వతీపురం రెవిన్యూ డివిజనల్ అధికారి కె.హేమలత, కె ఆర్ ఆర్ సి ఎస్డిసి జి కేశవ నాయుడు, జిల్లా విద్యాశాఖ అధికారి ఎన్ ప్రేమ కుమార్, గ్రామ, వార్డు సచివాలయాల నోడల్ అధికారి కె రామచంద్ర రావు తదితరులు పాల్గొన్నారు.

# హుకుంపేటలో పల్లె పల్లెకు తెలుగుదేశం



**పలాస, జనవరి 29, మేజర్‌న్యూస్:** వజ్రపుకొత్తూరు మండలం పల్లివూరు పంచాయతీ హుకుంపేట గ్రామంలో పల్లె పల్లెకు తెలుగుదేశం పార్టీ మండల పార్టీ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించి,అధిష్టానం ఇచ్చిన మెమొరాండం కోసం చర్చించడం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గౌరకల వసంత స్వామి, మం డల ప్రధాన కార్యదర్శి కర్ని రమణ, క్లస్టర్ ఇంఛార్జి పుచ్చ ఈశ్వరరావు, ఎంపీటీసీ సభ్యులు చిట్టిబాబు, బీసీ సెల్ గోవింద్ పాపారావు, అట్టాడా రఘు, ఆకుల పాపారావు, యూనిట్ ఇంఛార్జి మురిపింటి.పాపారావు గారు గర్ధం.దానేష్, సురాడ పెంటయ్య, చింత యోగేశ్వరరావు గారు,యూనిట్ ఇంఛార్జి కొత్తూరు అప్పారావు గారు,వంక రామారావు గారు,మదనాల జోగారావు గారు,వాసు గారు,పల్లివూరు పార్టీ పెద్దలు జనసేన నుండి నాయకులు పాల్గొన్నారు.

# స్పందనకు 266 వినతులు



## నిర్దేశిత గడువులోగా అర్జీ పరిష్కారం కావాలి
### పెండింగ్ అర్జీలు ఉండరాదు
### స్పష్టం చేసిన డిఆర్వో కె.మోహన్ కుమార్

**విశాఖపట్నం, జనవరి 29, మేజర్‌న్యూస్:** జిల్లావ్యాప్తంగా నిర్వహిస్తున్న జగనన్నకు చెబుదాం (జెకెసి) కార్యక్రమంలో వచ్చిన అర్జీలపై అధికారులు నిర్దేశిత సమయంలో పరిష్కారం చూపాలని జిల్లా రెవిన్యూ అధికారి కె. మోహన్ కుమార్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ తో కలిసి జెకెసి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 266 మంది అర్జీదారులు నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్వో మాట్లాడుతూజెకెసి ద్వారా అర్జీదారులు లాభపడాలన్నారు. ప్రభుత్వ అధికారులు, సిబ్బంది ప్రజలకు సేవకులుగానే భావించి, జవాబుదారీగా పనిచేయాలని సూచించారు. అధికారులు ఇచ్చిన సమాధానంతో అర్జీదారులు సంతృప్తి చెందకపోతే అర్జీలు రీఓపెన్ అవుతాయని, అటువంటి పరిస్థితి ఉండరాదని స్పష్టం చేశారు. అలాగే పెండింగ్ అర్జీలు లేకుండా అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని, జెకెసిలో వచ్చిన అర్జీలు, నిర్దేశిత గడువులోగా పరిష్కారం కావాలని తెలిపారు.సోమవారం నిర్వహించిన జెకెసికి 266 అర్జీలు రాగా, ఇందులో



రెవిన్యూ శాఖకు 76, జీవిఎంసికి 60, పోలీస్ శాఖకు 22, ఇతర శాఖలకు 108 వెరసి 266 అర్జీలు అందాయి.ఈ కార్యక్రమానికి ఏసీపి బాపూజీ, జివిఎంసి ఏడిసి వర్మ, వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## విశాఖ ఇంజనీరింగ్ కళాశాలలో
# 'యూత్ సేఫ్టీ' ఆన్లైన్ మీద అవగాహన



**మద్రిపాలెం, జనవరి 29 మేజర్ న్యూస్:** విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో యూత్ సేఫ్టీ మీద అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె.సి.ఐ వైజాగ్ ప్రెసిడెంట్ జె.ఎఫ్.ఎస్.బి చైతన్య పాల్గొని, ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ప్రస్తుత రోజుల్లో ఇంటర్నెట్లో (ఆన్లైన్లో ) జరిగే మోసాల గురించి తెలియజేస్తూ, ఆ మోసాలను ఏ విధంగా ఎదుర్కోవాలో వివరించారు. అదే విధంగా విద్యార్థిని, విద్యార్థులు నాయకత్వ లక్షణాలను అలవరుచుకొని, సామాజిక బాధ్యత ను పెంపొందించుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎన్.డి.టి రమేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.శ్రీధర్ పట్నాయక్, వైస్ ప్రిన్సిపల్ బి. జీవన రావు, ఎన్.ఎస్.ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ చిట్టిమిరెడ్డి వీరు నాయుడు, ఉమెన్స్ గ్రీవెన్స్ కో ఆర్డినేటర్ డాక్టర్ కె. దయానా వివిధ విభాగాల అధిపతులు, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకించే పార్టీలకే
# ఎన్నికలలో మాలమహానాడు మద్దతు
### ఉమ్మడి రాష్ట్రాల మాల మహానాడు వ్యవస్థాపకులు భాగం గోపాలరావు



భీమునిపట్నం జనవరి 29 మేజర్ న్యూస్ భీమిలి మండలం అంబేద్కర్ కాలనీలో ఉమ్మడి రాష్ట్రాల మాల మహానాడు వ్యవస్థపకులు భాగం గోపాలరావు ఎస్సీ వర్గీకరణ అంశంపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఇటీవల భారత ప్రధాని నరేంద్ర మోడీ హైదరాబాద్ ఎన్నికల సభలో ప్రసంగిస్తూ...ఎస్సీ వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని ప్రకటించడాన్ని మాల మహానాడు వ్యవస్థాపకుడుగా గతంలో తీవ్రంగా ఖండించామని తెలిపారు.వర్గీకరణ అంశం ముగిసిన అధ్యాయం దీనికోసం ఎస్సీల మధ్య విభేదాలు సృష్టిస్తే చూస్తూ ఊరుకోనేది లేదని హెచ్చరించారు.ఎస్సీ ఉప కులాలలో ఉన్న కులాలకు కులవృత్తులు ఉండగా మాల కులమునకు ఎటువంటి కులవృత్తి లేదని ఈ సందర్భంగా తెలిపారు.అన్నదమ్ముళ్ల ఉన్న మాల మాదిగల మధ్య బిజెపి ఏ ఇతర అగ్రవర్ణాల పార్టీలు ఎన్నికల నేపథ్యంలో చేస్తున్న కుట్రే ఈ వర్గీకరణ అంశమన్నారు. గతంలో ఎస్సీ వర్గీకరణ చేసి అందుకు తగిన మూల్యం అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చవిచూచారని తెలియజేశారు.ఈనెల 27న అనంతపురం జిల్లా ఉరవకొండలో తెలుగుదేశం బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు ప్రసంగిస్తూ... వర్గీకరణకు కట్టుబడి ఉన్నామని చెప్పడాన్ని తీవ్రంగా ఖండించారు.అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో చేసిన తప్పునే మరల చేయవద్దని హెచ్చరించారు. భారతదేశంలో బిజెపి ప్రభుత్వం వచ్చిన తర్వాత రిజర్వేషన్లను రద్దు చేయాలనే నేపథ్యంలో ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేస్తున్న బిజెపి ప్రభుత్వంపై పోరాటం ఎందుకు చెయ్యటం లేదని మంద కృష్ణ మాదిగకు గుర్తు చేశారు.బాబా సాహెబ్ అంబేద్కర్ చెప్పిన రాజ్యాధికారం కోసం ఉద్యమం చేయాలని పిలుపునిచ్చారు.రేపు జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తున్న పార్టీలకే మాల మహానాడు మద్దతు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు భాగం లక్ష్మి,విజయనగరం జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు గుడివాడ.శివ పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే ఏపికి ప్రత్యేక హూదా
### - సీనియర్ నేత కొయ్య ప్రసాద రెడ్డి

**ఆశీల్ మెట్ట ,విశాఖతూర్పు, జనవరి 29 మేజర్‌న్యూస్:**వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుతో మాత్రమే రాష్ట్రానికి ప్రత్యేక హెూదా వస్తుందనికాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కొయ్య ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. ఆయన హెూటల్ మేఘాలయ లో సోమవారం మీడియా సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో ఎన్నికల కురుక్షేత్రం మొదలయింది అన్నారు.గత పదేళ్ళలో టీడీపీ, వైసీపీ ప్రజలకు చేసిన అన్యాయం షర్మిల బాగా వివరిస్తున్నారు.2014 లో బీజేపీ టీడీపీ జనసేన ఉమ్మడిగా పోటీ చేశాయి అన్నారు. బీజేపీ అంటే బాబు జగన్ పవన్ అన్నారు.స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అవ్వాలి, పోలవరం పూర్తి అవ్వకూడదు అంటేనే ఆ రెండు పార్టీలు కి ఓటు వేయాలి అని ఎద్దేవా చేశారు. ప్రధాని మోడీ హామీ ఉల్లంఘించిఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇవ్వలేదు.కాంగ్రెస్ గెలిస్తే తొలి సంతకం చేసి ఏ పి కి ప్రత్యేక హెూదా ఇస్తారు.ఌసుజల స్రవంతి పూర్తి చేస్తాము అన్న మేనిఫెస్టో తో ముందుకు వెళతామని పేర్కొన్నారు.అంబటి రాంబాబు రోజా, పేర్ని నాని, ఊర కుక్కలు మాదిరిగా షర్మిల మీద విమర్శలు చేస్తున్నారు. భీమిలిలో జగన్‌సిద్ధం సభకు వస్తారనుకున్న నాలుగున్నర లక్షల మంది కూడా రాలేదు. జగన్ అర్జునుడు కాదు ఉత్తర కుమారుడు అని ఎద్దేవా చేశారు.కార్యకర్తలను జగన్ విస్మరిస్తున్నారు.సజ్జల రామకృష్ణా రెడ్డి దిగజారి షర్మిల మీద విమర్శలు చేస్తున్నారు.వైఎస్సార్ మీద వున్న అభిమానం వల్లనే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది అని గుర్తు చేశారు.టీడీపీ, వైసీపీ వేలం పాట మాదిరిగా



ఉచిత పథకాలు ప్రకటిస్తున్నారు.రైల్వే జోన్ జాప్యం వల్ల నష్టం జరుగుతోంది.విభజన హామీలు అమలు జరగడం లేదు అని విచారం వ్యక్తం చేశారు.గంగ వరం పోర్టుని అదానికి దోచి పెట్టారు. ఉత్తరాంధ్రను అభివృద్ధి చేయలేదు. దేశాన్ని, రాష్ట్రాన్ని కాంగ్రెస్ పార్టీ మాత్రమే ఆదుకుంటుంది.విశాఖను బొత్సకి తాకట్టు పెట్టారు అని విమర్శించారు. కాంగ్రెస్ అధ్యక్షుడు గోంప గోవిందరాజు, మాట్లాడుతూ, రాష్ట్రంలో పి సీ సీ అధ్యక్షురాలు గా షర్మిలా రెడ్డి రాకతో మాజీ కాంగ్రెస్ వాదులు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారు. వైఎస్సార్ మీద అభిమానం వుండి, వైసీపీ లోకి వెళ్లి జగన్ తో ఇమడ లేని నేతలు కాంగ్రెస్ పార్టీ లో చేరుతున్నారు. తద్వారా పార్టీ పూర్వ వైభవం వస్తుంది అన్నారుబీజేపీ విధానాలు ప్రజలు వ్యతిరేకిస్తున్నారని మండి పడ్డారు.మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు తలారి సురేష్, హాసిని వర్మ, మహ్మద్ హర్షద్ భాషా, నమ్మి రామారావు, దేవ, పాల్గొన్నారు.

## ఐఏపి టీ జూనియర్ సైన్స్ ఒలింపియాడ్లో శ్రీ చైతన్య హవా



విశాఖపట్నం, మేజర్ న్యూస్ :కేంద్రప్రభుత్వ నిధులతో హెచ్.బి.సి.యస్.ఇ (హెూమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్), ముంబాయి మరియు ఐఏపి టీ (ఇండియన్ అసోసియేషన్ అఫ్ ఫిజిక్స్ టీచర్స్ ) వారు ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన ఐ ఎ పి టీ -ఎన్ ఎస్ ఈ జె ఎస్ ఒలింపియాడ్లో ఆంధ్రప్రదేశ్ నుండి 45 మంది ఎంపిక కాగా అందులో వైజాగ్ జోన్ నుండి 29 మంది విద్యార్థులు ఒక్క శ్రీచైతన్య స్కూల్స్ నుండే ఎంపికై విజయకేతనం ఎగురవేశారని మీడియా ప్రతినిధి తెలిపారు.ఈ విద్యార్థులు ఫిబ్రవరి నెలలో జరగబోయే ఇండియన్ నేషనల్ జూనియర్ సైన్స్ ఒలింపియాడ్ లో పాల్గొనున్నారని . అర్హత సాధించిన విద్యార్థులకు అభినందన సభ రామ్ నగర్ శ్రీచైతన్య స్కూల్లో జరిగిందన్నారు ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులను ఉత్తరాంధ్రా ఎ.జి.ఎమ్-ఎమ్.వి. సురేష్, రీజనల్ ఇన్చార్జ్ ఎమ్. డి. అహ్మద్ ఆలీ, జోనల్ అకడమిక్ కో-ఆర్డినేటర్ ఎల్.రాజేష్, ప్రిన్సిపాల్ రవికిరణ్, ఐ.పి.ఎల్-ఇన్ చార్జ్ గౌరినాయుడు, సురేష్లు అభినందించారు.ఈ ఫలితాలు ఒలింపియాడ్ పరీక్షలలో శ్రీచైతన్య యొక్క ఆదిపత్యాన్ని మరో మారు నిరూపించాయని, శ్రీచైతన్య ఆల్ ఇండియా నెం.1గా నిలిచిందని శ్రీచైతన్య స్కూల్స్ అకడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు. ఈ ఫలితాలను సాధించిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు ఆయన అభినందనలు తెలియజేశారు

# తోపుడు బండ్ల కార్మికులకు హాకర్ జోన్ ఏర్పాటు చేయాలి, ఉపాధి రక్షణ కల్పించాలి



**విశాఖపట్నం, జనవరి 29, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద మద్దిలపాలెం సిటీ డిపో హైవేపై ఉన్న తోపుడుబండ్ల కార్మికులు, ద్వారకా నగర్ 4, ఐదు, లైన్లో తోపుడుబండ్లు బడ్డీలు కార్మికులు సమస్యలపై ధర్నా జరిగింది. మద్దిలపాలెం హైవే తోపుడు బండ్లు కార్మికులకు హ్యాకర్ జోన్ ప్రకటించి వెండింగ్ బోర్డు వేసి ఎనిమిది సంవత్సరాలు అవుతుందని అన్నారు. హ్యాకర్ జోన్ లో ఉన్న 32 మంది కార్మికులకు షెల్టర్ ఏర్పాటు చేసి, కరెంటు, మంచినీటి సౌకర్యం, బాత్రూమ్స్ ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేయడం జరిగింది. 2014 స్ట్రీట్ వెండర్స్ చట్టం ప్రకారం రోడ్డు పక్కన బ్రతికే చిల్లర వర్తకులకు ఉపాధి రక్షణ కల్పించాలని, హ్యాకర్ జోన్లో సౌకర్యాలు కల్పించాలని కోరారు. మరో ప్రక్క ఆర్టీసీ ఖాళీ స్థలంలో హైవే ఫేసింగ్ లో షాపులు ఏర్పాటు చేయడానికి టెండర్స్ ని ఆమోదించడం జరిగిందని, ఈ షాపులు ఏర్పాటు అయితే హైవేపై ఉన్న మా తోపుడు బండ్లు తొలగిస్తారని తక్షణం హైవే ఫేసింగ్ లో షాపులు ఆర్టీసీ వారు ఏర్పాటు చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. తోపుడు బండ్లు కార్మికులకు ఉపాధి పోతే నగరంలో ఉన్న తోపుడు బండ్లు కార్మికులను కదిలించి జీవీఎంసీ ఆఫీసును ముట్టడిస్తామని హెచ్చరించారు.మరో ప్రక్క ద్వారకా నగర్ 4, ఐదు లైన్ల లో ఉన్న తోపుడు బండ్లు కార్మికులకు రక్షణ కల్పించాలని మూడు నెలల క్రితం తొలగించిన నాలుగు బడ్డీలను ఏర్పాటు చేయాలని కోరారు. గత 20 సంవత్సరాలు నుండి ఈ ప్రాంతంలో తోపుడుబండ్లు బడ్డీలపై చిల్లర వర్తకులుగా 15 మంది బ్రతుకుతున్నారని వారి కుటుంబాలు ఈ వ్యాపారాలపై ఆధారపడి ఉన్నాయని అన్నారు. నగరంలో అనేక ఉత్పత్తులపై అమూల్ బడ్డీలు ఏర్పాటు చేశారని చిన్న చిన్న తోబడి బండ్లు కార్మికులను తొలగించడం సరికాదని అన్నారు. స్వయం ఉపాధితో బ్రతుకుతున్న తోపుడుబండ్ల కార్మికులకు ఉపాధి రక్షణ కల్పించాలని నగరంలో ఒక్క తోపుడు బండిని కూడా తొలగించరాదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మద్దిలపాలెం హైవే ద్వారకా నగర్ దోపిడిపల్లి కార్మికులు సుమారు 50 మంది పాల్గొన్నారు. విశాఖ తోపుడు బండ్లు బడ్డీల కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఏ.సింహాచలం, సిఐటియు మద్దిలపాలెం జోన్ కార్యదర్శి ,తోపుడు బండ్లు కార్మిక సంఘం గౌరవ అధ్యక్షులు పి.వెంకట్రావు, సిఐటియు సీనియర్ నాయకులు అనపర్తి అప్పారావు, మద్దిలపాలెం హైవే తోపుడు బండ్లు నాయకులు కోలా శ్రీను, నారాయణరావు, చిన్నా, గణేష్, ద్వారకా నగర్ తోపుడుబండ్లు సంఘం నాయకులు రాజీ, రాము, ప్రసాదు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# రాష్ట్రానికి పట్టిన వైకాపా జబ్బుకు టీడీపీ
### - జనసేన పోత్తే వ్యాక్సిన్.
### చంద్రబాబు నాయుడు పాలన కోసం రాష్ట్ర ప్రజలందరూ ఎదురుచూస్తున్నారు.
### - మాజీ శాసనసభ్యులు పీలా గోవింద సత్యనారాయణ.



**అనకాపల్లి, జనవరి 29, మేజర్ న్యూస్:** అనకాపల్లి పట్టణం 84వ వార్డు లక్ష్మీ నారాయణ నగర్, రింగ్ రోడ్డు ప్రాంతాలల్లో రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు మాధంశెట్టి నీలబాబు ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ- బాబు ష్యూరిటి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి రాగానే భవిష్యత్తుకు గ్యారెంటి పథకాలను అర్హులందరికీ అందిస్తామన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అవ్వగానే పెంచిన కరెంట్, గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలను తగ్గిస్తామన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఏడాదికి 3 గ్యాస్ సిలిండర్లు ఉచితమని తెలియజేసారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి భవిష్యత్తుకు గ్యారెంటీ రిజిస్ట్రేషన్లు చేసి పథకాలను ప్రజలకు, మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర, కొణతాల ఉమ, యూనిట్ ఇంచార్జీ తలారి లక్ష్మి ప్రసాద్, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నేడు మాంసం దుకాణాలకు సెలవు
### జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ



విశాఖపట్నం జనవరి 29, మేజర్‌న్యూస్: మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా నేడు మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలోని మాంసం, చేపలు విక్రయించకూడదని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ సోమవారం తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా మాంసం, చేపలు విక్రయించిన దుకాణాలపై జీవీఎంసీ పశువైద్య విభాగపు సిబ్బంది అపరాద రుసుము విధిస్తారని తెలిపారు. రూ.500 నుండి రూ.5000 వరకు అపరాద రుసుముతో పాటు వారి వ్యాపార లైసెన్సులు, పట్టుబడిన మాంసం ను సీజ్ చేయబడునని పేర్కొన్నారు. కావున అతిక్రమించి మాంసం వ్యాపారాన్ని నేడు జరపరాదని ఆయన తెలిపారు.

# పోలీసులపై ఫిర్యాదుల కోసం ప్రత్యేక అథారిటీ
### జిల్లా పోలీసు ఫిర్యాదుల ప్రాధికార సంస్థ చైర్మన్ వరప్రసాదరావు

**శ్రీకాకుళం, జనవరి 29, మేజర్‌న్యూస్:**పోలీసులపై చర్యలకు సంబంధించి ప్రజల ఫిర్యాదుల పరిష్కారం కోసం జిల్లా పోలీసు ఫిర్యాదుల ప్రాధికార (అథారిటీ) సంస్థ పనిచేస్తుందని ఆ సంస్థ చైర్మన్, విశ్రాంత జిల్లా జడ్జి ఎ. వర ప్రసాదరావు అన్నారు. తీవ్రమైన దుష్ప్రవర్తన కారణంగా కస్టడీలో మృతి, దాడి, అత్యాచారం వంటి ఘటనలు జరిగిన సందర్భంలో విచారణ నిర్వహించి పోలీసులపై చర్యలకు తమ సంస్థ సిఫార్సు చేస్తుందని చెప్పారు. ఆర్ అండ్ బి అతిథి గృహంలో సోమవారం ఉదయం జరిగిన విలేకరుల సమావేశంలో అథారిటీ సభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. మానవ హక్కులను ఉల్లంఘించే కానిస్టేబుల్ నుంచి డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ స్థాయి వరకు ఉన్న పోలీసు అధికారులపై ఫిర్యాదులను పరిశీలించడానికి జిల్లా స్థాయిలో ఈ అథారిటీ పనిచేస్తుందని, పోలీసు సూపరింటెండెంట్ స్థాయి అంతకంటే ఎక్కువ స్థాయి అధికారులపై ఫిర్యాదులను పరిశీలించడానికి రాష్ట్ర స్థాయిలో విశ్రాంత జస్టిస్ ఉమాదేవి నేతృత్వంలో మరో అథారిటీ పని చేస్తున్నదని అన్నారు. . ప్రజలను తమ కార్యాలయాలకు పిలిపించి చట్టవిరుద్ధంగా నిర్బంధించడం, శారీరక హింస, మాటలతో దుర్భాషలాడడం వంటి ఘటనలలో సంబంధిత పోలీసు అధికారుల చర్యల కోసం తమకు పిటిషన్లు అందజేయవచ్చని చెప్పారు. తమ అథారిటీకి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అరకు,



అనకాపల్లి జిల్లాల పరిధి ఉందని, ఫిర్యాదులు నేరుగా గాని ఆన్లైన్ ద్వారా గాని లేదా 9494841172 నెంబర్ ని సంప్రదించడం ద్వారా గాని అందజేయవచ్చన్నారు. 2021 జూలైలో ఏర్పడిన ఈ అథారిటీకి ఇప్పటి వరకు 54 ఫిర్యాదులు వచ్చాయని వివరించారు. నేరం జరిగిందని భావించిన సంవత్సరంలోపు, పోలీసు ఉన్నతాధికారులను సంప్రదించినా కూడా ఎలాంటి చర్యలు తీసుకొని ఫిర్యాదులను తాము స్వీకరిస్తామని అన్నారు. సమావేశంలో చైర్మన్ తో పాటు సభ్యులు విశ్రాంత అదనపు జాయింట్ కలెక్టర్ పి.రజినీకాంతరావు, రెడ్ క్రాస్ రాష్ట్ర వైస్ చైర్మన్ పి.జగన్మోహన్రావు, విశ్రాంత అధికారి కె.రంగరాజు ఉన్నారు

# శంకర్ ఫౌండేషన్ లో వర్క్ షాప్



**విశాఖపట్నం, జనవరి 29, మేజర్‌న్యూస్:**నాయుడు తోట శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఒకరోజు వర్క్ షాప్ నిర్వహించారు. సోమవారం నిర్వహించిన ఈ వర్క్ షాప్ లో ఆప్తామాలజీలో క్లినికల్ అప్డేట్స్ పై వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్ లో శంకర్ ఫౌండేషన్ ఎగ్జిక్యూటివ్ ట్రస్ట్ ఆత్మకూరి కృష్ణ కుమార్, ఆత్మకూరు విజయ్ కుమార్, జిఎం ఏ రాధాకృష్ణన్, పాల్గొని మాట్లాడుతూ శంకర్ ఫౌండేషన్ లో క్లినికల్ సేవలను అభివృద్ధి చేసి, సమాజంలో అంధత్వాన్ని నిర్మూలనకు పాటుపడుతుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉత్తరాంధ్ర జిల్లాల నుంచి జిల్లా ప్రోగ్రామ్స్ ఆఫీసర్, పారామెడికల్ ఆప్తాల్మిక్ ఆఫీసర్లు, కంటి వెలుగు పారామెడికల్, మెడికల్ ఆప్తాల్ మిక్ అసిస్టెంట్లు, ఈ వర్క్ షాప్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆసుపత్రి డిపిఎం, నేత్ర వైద్య అధికారులు చేస్తున్న సేవలను ప్రశంసించారు. డాక్టర్ కృష్ణ ప్రసాద్, డాక్టర్ రవీంద్ర , డాక్టర్ శిరీష్, డాక్టర్ కృష్ణ, డాక్టర్ సువర్ణ, డాక్టర్ సౌమ్య వర్క్ షాప్ లో శంకర్ ఫౌండేషన్ లో క్లినికల్ అభివృద్ధి, ఆప్తామాలజీలో విప్లవాత్మక మార్పులను వివరించారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఫౌండేషన్ సూపరింటెండెంట్ డాక్టర్ వి మీనాక్షిని, అనకాపల్లి జిల్లా డిపిఎం డాక్టర్ జి వి రమణ కుమార్, పార్వతీపురం డిపిఎం డాక్టర్ కే సుకుమార్, డిపిఎం డాక్టర్ విశ్వేశ్వర నాయుడు లను ఘనంగా సన్మానించారు. కార్యక్రమాన్ని కేవీ. వేణుగోపాల్ సమన్వయ పరచగా, సీనియర్ మేనేజర్ అప్పలరాజు స్వాగతం పలికారు. శంకర్ ఫౌండేషన్ ఆస్పత్రిలో కల్పిస్తున్న సౌకర్యాలను డీజీఎం రమేష్ కుమార్ వివరించారు. ఈ కార్యక్రమంలో %ణ+వీ% పిఆర్ బంగార్రాజు, కంటి వైద్యులు వైద్యాధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్నకు చెబుదాంకు 93 వినతులు
### అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు



**విశాఖపట్నం జనవరి- 29, మేజర్‌న్యూస్:** జివిఎంసి కమిషనర్ సిఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు జివిఎంసి ప్రధాన కార్యాలయంలో "జగనన్నకు చెబుదాం" కార్యక్రమాన్ని జివిఎంసి అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు సోమవారం నిర్వహించారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "జగనన్నకు చెబుదాం" కార్యక్రమానికి జివిఎంసి కి సంబంధించి 93 అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా ఒకటవ జోన్ కు 01, రెండవ జోన్ కు 05, 3వ జోన్ కు 14, నాలుగవ జోన్ కు 11, 5వ జోన్ కు 16, ఆరవ జోనుకు 22, 8వ జోన్ కు 11, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 13 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి పరిపాలన విభాగానికి 04, ప్రజా ఆరోగ్య విభాగమునకు 02, మొక్కల విభాగానికి 05, యు సి డి విభాగానికి 02 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు.ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను నిర్ణీత సమయం లో పరిష్కరించాలని జివిఎంసి కమిషనరు ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఇంజినీరు పి.రవికృష్ణరాజు, అదనపు కమిషనర్ డా.వి.సన్యాసి రావు, చీఫ్ మెడికల్ ఆఫీసరు డా.నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానరు సురేష్ కుమార్, ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వాసుదేవ రెడ్డి, కార్యదర్శి పి.నల్లనయ్య, ఎఫ్.ఎ %డ% ఎ.ఓ మల్లికాంబ, డి.సి(ఆర్) ఎమ్.వి.డి.ఫణిరామ్, పర్యవేక్షక ఇంజినీర్లు కృష్ణారావు, శాంసన్ రాజు, రామమోహనరావు, వేణుగోపాల్, డిపిఓ చంద్రిక, బయోలజిస్ట్ సాంబమూర్తి, డిసిపి నరేంద్ర, ఏసిపిలు, యుసిడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవార్డులు బాధ్యతలను మరింత పెంచుతాయి

**గాజువాక, జనవరి 29 మేజర్‌న్యూస్:**అవార్డులు బాధ్యతలను పెంచుతాయని, ఇదే స్ఫూర్తితో మరింత ముందుకు సాగాలని హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రాష్ట్ర కార్యదర్శి మంత్రి శ్యామ్ ప్రసాద్ అన్నారు. కూర్మన్న పాలెం శిష్టకరణాల అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ సేవల ద్వారా గుర్తింపు లభిస్తుందని, కూర్మన్నపా లెం అసోసియేషన్ ద్వారా చేస్తున్న సేవలు విశేషనీయమని, ఈ సేవలను మరింత విస్తృతం చేసేందుకు తన వంతు పూర్తి సహకారం అందిస్తామన్నారు. రాష్ట్ర సోషల్ మీడియా ఛైర్మన్ సనమూర్తి మాట్లాడుతూ జిల్లాలో వివిధ అసోసి యేషన్లకు కూర్మన్నపాలెం అసోసియేషన్ ఆదర్శనీయమని, ఇది గర్వించదగ్గ విషయమన్నారు. అందరి సహకారంతో వెటరన్ సేవా అవార్డు లభించిందని మాజీ సైనికుడు,



అవార్డు గ్రహిత పీవీవీఎన్. మూర్తి పేర్కొన్నారు. అనంతరం అవార్డు గ్రహీత మూర్తిని సత్కరించి జ్ఞాపికను అందజేశారు. కార్యదర్శి డి.సత్యా రావు మాట్లాడుతూ అవార్డు రావటం మంచి విషయమని, ఇదే స్ఫూర్తితో మరి న్ని అవార్డులు సాధించాలన్నారు. కార్యక్రమంలో అధ్యక్షుడు పీవీఎస్ఎన్.గోపాల్, జిల్లా కార్యదర్శి మంత్రి నరసింహామూర్తి, ప్రతినిధులు డి.గురునాధరావు, కె.ర వీంద్ర, కెఎస్ఆర్.పట్నాయక్, బీవీఎన్. కృష్ణ, బాబు పట్నాసక్, కిషోర్, ప్రసాద్, ఆర్ఎల్వై.శ్రీను, ప్రసాదరావు, శంకర్, కళ్యాణి, వరలక్ష్మి, చరణ్ పాల్గొన్నారు.

# నేడే తర్లువాడలో వైఎస్సార్ ఆసరా: ముఖ్యఅతిథిగా అవంతి

**అనందపురం జనవరి 29 మేజర్ న్యూస్:**ఆనందపురం మండలం తర్లవాడ గ్రామపంచాయతీలో మంగళవారం ఉదయం 10 గంటలకు వైయస్సార్ ఆసరా కార్యక్రమం ను భీమిలి శాసనసభ్యులు ముత్తం శెట్టి శ్రీనివాసరావు పాల్గొని ప్రారంభిస్తారని కావున మండలంలో ఉన్న,సర్పంచులు ఎంపీటీసీలు కన్వీనర్లు నాయకులందరూ హాజరుకావాలని స్థానిక సర్పంచ్ బి ఆర్ బి నాయుడు తెలిపారు.

